RNI NO. TELTEL/2022/83470

manasakshi.in

# మనసాక్షి

మీకోసం

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మల్లి నాగిరెడ్డి

## బెంగాల్‌లో భారీ మెజారిటీ మాదే..

- ఒడిషాలో పూర్తిగా మాదే పైచేయి
- ప్రధాని నరేంద్రమోదీ ఆశాభావం
- తీర్పులను కూడా వక్రీకరిస్తున్నారు
- తీర్పులను అమలు చేసేది లేదని బెదిరింపులు
- అవినీతి రహిత పాలన
- తట్టుకోలేకపోతున్న విపక్షాలు
- బెంగాల్,జార్ఖండ్ ప్రచారంలో ప్రధాని మోదీ



2లో



2లో

## నరేంద్రమోడీకి ప్రజలతో సంబంధం లేదు

కేవలం పరమాత్మతోనే ఆయనకు బంధం

ఎన్నికల ప్రచారంలో రాహుల్ ఎద్దేవా

నల్గొండ | హైదరాబాద్ | సంపుటి : 2. సంచిక :249 | బుధవారం 29 మే 2024 | పేజీలు 8 | వెల: రూ. 1.00 | epaper.manasakshi.in

## రారెత్తిస్తున్న ఎండలు..



2లో

- భగభగమండిపోతున్న భానుడు
- దేశ రాజధాని ఢిల్లీలో 48 డిగ్రీల ఉష్ణోగ్రత
- 7 రాష్ట్రాలకు రెడ్ అలర్ట్ జారీ
- జూన్ నుంచే భారీగా వర్షాలు
- రుతుపవనాల రాకతో ముందస్తుగా వానలు
- భారత వాతావరణ శాఖ వెల్లడి



2లో

## ఆదిలాబాద్‌లో రైతన్నలపైన లాఠీచార్జి

- రాజకీయాలు పక్కన పెట్టి
- రైతులను ఆదుకోండి
- సిఎం రేవంత్ రాజకీమయ పర్యటనలతో కాలం గడిపేస్తున్నారు
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ విమర్శలు


## "పారదర్శకంగా ఎన్నికలు

రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికలు పారదర్శకంగా జరిగాయి. ఏ వ్యవస్థనూ దుర్వినియోగం చేయలేదు. పక్కనున్న ఆంధ్రప్రదేశ్‌లో ఎంతమంది అధికారులను మార్చారు, తెలంగాణలో ఎంతమందిని మార్చారన్నది అందరికీ తెలుసు. ఒకవేళ అధికారులు మాకు అనుకూలంగా పనిచేసి ఉంటే ప్రతిపక్షాలు చూస్తూ కూర్చోవు కదా! ఎన్నికల సమయంలో ఏ ఒక్క అధికారిపైనా ఆరోపణలు రాలేదు" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ఆహ్వానం సోనియాతో సీఎం రేవంత్ భేటీ



**న్యూఢిల్లీ,మనసాక్షి:** కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీతో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మంగళవారం భేటీ అయ్యారు. సోనియాతో సమావేశం ముగిసిన వెంటనే ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు రావాల్సిందిగా సోనియా గాంధీని కోరినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన నాయకురాలిగా సోనియా గాంధీని అవతరణ దినోత్సవ వేడుకలకు ఆహ్వానించినట్లు తెలిపారు. రాష్ట్ర అవతరణ ఉత్సవాలకు జూన్ 2న సోనియా విచ్చేస్తారని, ఆమె పర్యటన కోసం కాంగ్రెస్ శ్రేణులంతా ఉత్సాహంగా ఏర్పాట్లు చేస్తామన్నారు. తమ ఆహ్వానాన్ని మన్నించి రాష్ట్రానికి వచ్చేందుకు ఒప్పుకున్న సోనియాగాంధీకి కాంగ్రెస్ నేతలు, తెలంగాణ ప్రజలందరి తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లోనే సోనియాగాంధీ చేతుల మీదుగా రాష్ట్ర గీతం జయ జయహే ను ఆవిష్కరించనున్నట్లు వెల్లడించారు. అలాగే.. తెలంగాణ ఉద్యమంలో భాగస్వాములైన ఉద్యమకారులందరినీ ఈ వేడుకలకు అధికారికంగా ఆహ్వానిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ వేడుకల్లో ఉద్యమకారులందరికీ సమాన గౌరవం దక్కుతుందని, ప్రజా తెలంగాణలో జరుగుతున్న మొట్టమొదటి రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలని తెలిపారు.



# ఫోన్ ట్యాపింగ్‌పై మౌనమెందుకు?

- తెలంగాణలో విద్యుత్ సమస్య లేదు
- వినియోగం పెరగడంతో కొన్నిచోట్ల అవాంతరాలు
- కేసీఆర్ అసెంబ్లీకి వస్తే అవన్నీ చర్చిస్తాం
- మేడిగడ్డ ప్రాజెక్టు వెన్నెముక ఇరిగింది
- అది నేనే ముందే చెప్పా..
- గత ప్రభుత్వం నీళ్లను సముద్రంలోకి విడిచారు
- సముద్రంలో పోసిన నీళ్లకు కరెంట్ బిల్లు కట్టాం
- మీడియా చిట్‌చాట్‌లో సీఎం రేవంత్

**న్యూఢిల్లీ,మనసాక్షి:** తెలంగాణలో విద్యుత్ సమస్య లేదన్నారు సీఎం రేవంత్‌రెడ్డి. విద్యుత్ వినియోగం పెరగడంతో సరఫరాలో కొన్నిచోట్ల అవాంతరాలు ఏర్పడుతోందన్నారు. పనిలోపనిగా తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై రోజుకో విషయం వెలుగులోకి వస్తోంది. ఢిల్లీ వెళ్లిన సీఎం రేవంత్‌రెడ్డి, అక్కడి మీడియాతో చిట్‌చాట్ చేశారు. ఈ సందర్భంగా కీలక విషయాలను వెల్లడించారు. చీటికి మాటికీ సీబీఐ విచారణ కోరే కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావులు, ఫోన్ ట్యాపింగ్ విషయంలో ఎందుకు సైలెంట్‌గా ఉన్నారని అన్నారు. ఎందుకు సీబీఐ విచారణ కోరలేదన్నారు. ఈ వ్యవహారంలో పోలీసులకు కావాల్సినంత స్వేచ్ఛ ఇచ్చామన్నారు. మా ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ చేయలేదని, ఆ అవసరంలేదని మాకు లేదన్నారు. ట్యాపింగ్ లాంటి వెదవ పనులు తాము చేయమని చెప్పుకొచ్చారు. అసెంబ్లీలో

...చర్చించాల్సిన ప్రజా సమస్యలు చాలా ఉన్నాయని, ప్రతిపక్ష నేత కేసీఆర్ అసెంబ్లీకి వస్తే అవన్నీ చర్చిస్తామన్నారు. ఎన్నికల సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో అనేక విమర్శలు, ఆరోపణలతో అధికారుల బదిలీలు జరిగాయన్నారు. తెలంగాణలో అలాంటి ఆరోపణలకు ఏమాత్రం తావులేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో నిపుణులు చెప్పింది మాత్రమే పరిగణనలోకి తీసుకుంటామన్నారు. దాని ఆధారంగానే ముందుకు వెళ్తామన్నారు. అత్యంత పాదర్శకంగా తమ పాలన సాగుతోందన్న సీఎం రేవంత్, ఈ విషయంలో ప్రత్యర్థి పార్టీలు విమర్శించే అవకాశం లేదన్నారు. తెలంగాణ గేయానికి సంబంధించిన పనులను వేరేవాళ్లకు అప్పగించడంపై వస్తున్న విమర్శలపైనా మాట్లాడారు సీఎం రేవంత్‌రెడ్డి. తెలంగాణ గేయానికి సంబంధించిన పనులను అందెశ్రీ అప్పగించామన్నా రు. ఎవర్ని తీసుకుంటారనేది ఆయన ఇష్టమన్నారు. తెలంగాణ అధికారిక చిహ్నం రూపకల్పన రుద్ర రాజేశంకి ఇచ్చామన్నారు. తెలంగాణ అంటే రాచరికానికి వ్యతిరేకమని, త్యాగాలు పోరాటాలు గుర్తుకు వస్తాయన్నారు. అవి గుర్తుకు వచ్చేలా చిహ్నం, గేయం రూపొందిస్తున్నామని తెలియజేశారు. మిగతా విషయాల్లో తాను జోక్యం చేసుకోనన్నారు సీఎం. మేడిగడ్డ ప్రాజెక్టు వెన్నెముక ఇరిగింది అని తాను ముందే చెప్పానని తెలిపారు. గత ప్రభుత్వం నీళ్లను సముద్రంలోకి విడిచారు, సముద్రంలో పోసిన నీళ్లకు కరెంట్ బిల్లు కట్టామని చెప్పారు. మరోవైపు.. రాష్ట్రంలో తన పాలన అత్యంత పారదర్శకంగా సాగుతుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రత్యర్థి పార్టీలు విమర్శించే అవకాశం కూడా ఇవ్వడంలేదని చెప్పారు. తెలంగాణ అంటేనే రాచరికనికి వ్యతిరేకమని.. త్యాగాలు, పొరటాలు గుర్తొస్తాయన్నారు. అవే గుర్తుకు వచ్చేలా చిహ్నం, గేయం రూపొందిస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. తెలంగాణ గేయానికి సంగీతం సమకూర్చడం

- మిగతా 2వ పేజీలో

## జడ్జీల ఫోన్లూ.. చాటుగా విన్నారు!

- వ్యక్తిగత సమాచారం సేకరించి.. అవసరమైనప్పుడు ప్రభావిత చేసేందుకు కుట్ర
- భారాస కోసం రూ.13 కోట్ల ఎలక్టోరల్ బాండ్లు కొన్న శ్రీధర్‌రావు
- వాంగ్మూలంలో కీలక నిందితుడు భుజంగరావు వెల్లడి

స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్(ఎస్ఐబీ) కేంద్రంగా జరిగిన ఫోన్ ట్యాపింగ్‌లో కీలక అంశాలు వెలుగుచూస్తున్నాయి. జడ్జీల ఫోన్లను సైతం ట్యాప్ చేసినట్లు తాజాగా బహిర్గతం కావడం సంచలనంగా మారింది.

**హైదరాబాద్,మనసాక్షి:** స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్(ఎస్ఐబీ) కేంద్రంగా జరిగిన ఫోన్ ట్యాపింగ్‌లో కీలక అంశాలు వెలుగుచూస్తున్నాయి. జడ్జీల ఫోన్లను సైతం ట్యాప్ చేసినట్లు తాజాగా బహిర్గతం కావడం సంచలనంగా మారింది. ప్రభుత్వ కేసులు, భారాస నేతలకు సంబంధించిన కేసుల్ని పర్యవేక్షిస్తున్న న్యాయవాదులతోపాటు హైకోర్టు న్యాయమూర్తుల ఫోన్లు కూడా ట్యాప్ అయినట్లు న్యాయస్థానానికి పోలీసులు సమర్పించిన నిందితుడి నేరాంగీకార వాంగ్మూలంలో పేర్కొనడం కలకలం రేపుతోంది. ఇందుకు ఉదాహరణగా

- మిగతా 2వ పేజీలో



## కవితకు బెయిల్ ఇవ్వొద్దు..

### హైకోర్టులో ఈడీ, సీబీఐ వాదనలు



- సాక్షులను బెదిరించారు..
- సాక్ష్యాలను చెరిపేశారు
- కవిత సాధారణ మహిళ కాదు..
- రాజకీయ శక్తి సామర్థ్యాలున్న వ్యక్తి
- 2 రోజుల్లో 4 ఫోన్లను ఫార్మాట్ చేశారు
- బెయిల్ ఇవ్వొద్దు..
- దిల్లీ హైకోర్టులో ఈడీ, సీబీఐ వాదనలు
- తీర్పు రిజర్వ్.. 30 లేదా 31 తేదీల్లో వెల్లడి

**న్యూఢిల్లీ,మనసాక్షి:** ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్‌పై మంగళవారం ఢిల్లీ హైకోర్టులో విచారణ జరిగింది. కవిత బెయిల్ పిటిషన్‌ను జస్టిస్ స్వర్ణకాంత శర్మ విచారించారు. నిన్న(సోమావారం) కవిత తరఫున ముగిసిన వాదనలు విపించారు. . సీబీఐ, ఈడీ దర్యాప్తుకు సహకరించిన నేపథ్యంలో కవితకు బెయిల్ ఇవ్వాలని ఆమె తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు.నేడు ఈడీ, సీబీఐ వాదనలు వినిపించింది.

ఈడీ, సీబీఐ వాదనల అనంతరం తీర్పు రిజర్వ్ చేస్తామని ఇంతకముందే న్యాయమూర్తి జస్టిస్ స్వర్ణకాంత శర్మ ప్రకటించిన విషయం తెలిసిందే. నేడు ఈడీ తరఫు న్యాయవాది జోహెబ్ హుసేన్ వాదనలు వినిపిస్తూ.. లిక్కర్ కేసులో ఎమ్మెల్సీ కవిత కింగ్ పిన్ అని పేర్కొన్నారు. లిక్కర్ కేసులో అక్రమ సొమ్ము ఆమెకు చేరిందని, దీనికి సంబంధించిన వాట్సాప్ చాట్లు తమ వద్ద ఉన్నాయని చెప్పారు.



## విత్తనాల కోసం రైతుల క్యూ

- దుబ్బాక ఆగ్రోస్ ముందు రైతులు ఆందోళన
- పట్టించుకోని వ్యవసాయ శాఖ అధికారులు
- నాకు కమిషన్ ఇస్తే చాలు..?
- నాకేం పట్టింపు అంటున్న అధికారులు

**దుబ్బాక, మే 28, మనసాక్షి :**

వ్యవసాయ శాఖ అధికారుల అలసత్వం ప్రభుత్వం నిర్లక్ష్యము తెలియదు కానీ రైతులకు విత్తనాలు దొరకగా అగ్రోస్ షాపుల ముందు రైతులు క్యూ లైన్ లో వేచి చూసిన విత్తనాల దొరకకపోవడంతో అన్నదాతలుఆందోళన చేశారు. మంగళవారం సిద్దిపేట జిల్లా దుబ్బాకలో రైతులు జిగులు పత్తి విత్తనాల కోసం రైతులు అగ్రోస్ దుకాణం ముందు క్యూ లైన్ లో వేచి చూసిన విత్తనాలు దొరకకపోవడంతో ఆగ్రహించిన రైతన్నలు కడుపు మంటతో దుకాణం ముందు ఆందోళనకు దిగారు ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ... గత ప్రభుత్వంలో రైతులు విత్తనాల కోసం కానీ ఎరువుల కోసం ఎదురుచూసిన దాఖలాలు లేవు అని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. మార్కెట్లో విత్తనాలు లేకపోవడంతో అసలే వర్షాకాలం ప్రారంభమైంది విత్తనాలు వేసుకునే సమయంలో రైతులకు విత్తనాలు లేకపోవడంతో

ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతులకు మేలు జరగడం ఏమో తెలియదు కానీ పూర్తిస్థాయిలో ఇబ్బందులు అయితే కలుగుతున్నాయని అన్నారు.

ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులకు కావలసిన విత్తనాలను ఎరువులను అందుబాటులో ఉంచాలని లేనిపక్షంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి దాపురిస్తుందని అన్నారు. అంతేకాకుండా ఎద్దు ఏడ్చిన వ్యవసాయం.... సరిగా కొనసాగదని రైతు ఏడ్చిన రాజ్యము నిలబడదని...!

**విషయం అందరికి తెలిసిందే**

ఇలానే రైతులను ఇబ్బంది పెడితే ఈ నీ ప్రభుత్వం కూడా కూలిపోతుందని అన్నారు.

చూడాలి మరి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా స్పందిస్తుందో రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు చేస్తున్నారు



# జడ్జీల ఫోన్లూ.. చాటుగా విన్నారు!

ఓ హైకోర్టు జడ్జి పేరును దర్యాప్తు అధికారులు ప్రస్తావించారు. ఇప్పటివరకూ రాజకీయ నాయకుల ఫోన్లనే ట్యాప్ చేసినట్లు బహిర్గతం కాగా.. ఆ జాబితాలో జడ్జీలు, జర్నలిస్టులు ఉన్నట్లు కేసులో కీలక నిందితుడు, అదనపు ఎస్పీ(సస్పెండెడ్) నాయిని భుజంగరావు వాంగ్మూలంలో తాజాగా బహిర్గతం కావడం సంచలనంగా మారింది. వ్యక్తిగత జీవితాలకు సంబంధించిన సమాచారం సేకరించడం ద్వారా అవసరమైనప్పుడు వారిని ప్రభావితం చేయాలనుకున్నట్లు భుజంగరావు వెల్లడించారు. ఫోన్ ట్యాపింగ్‌పై డీజీపీ, అదనపు డీజీపీలు క్షుణ్నంగా సమీక్ష జరిపేవారు కాదని.. ట్యాప్ చేసే ప్రతి ఫోన్ నంబర్‌ను పరిశీలించేవారు కాదని ఆయన చెప్పారు. దీంతో ఎస్ఐబీ మాజీ ఓఎస్డీ ప్రభాకర్‌రావు, డీఎస్పీ(సస్పెండెడ్) ప్రణీత్‌రావు ఇష్టానుసారంగా వ్యవహరించారని వాంగ్మూలంలో పేర్కొన్నారు. భారాసకు మేలు చేకూర్చేందుకు 2018 శాసనసభ ఎన్నికలకు ముందే అప్పటి ఇంటెలిజెన్స్ చీఫ్ నవీన్‌చంద్‌ను సంప్రదించిన తర్వాతే ఎస్ఐబీలో ప్రభాకర్‌రావు స్పెషల్ ఆపరేషన్ టీం(ఎస్‌వోటీ) ప్రారంభించినట్లు వెల్లడించారు. భుజంగరావు వాంగ్మూలంలోని మరిన్ని కీలకాంశాలు ఆయన మాటల్లోనే..ఐపీడీఆర్ విశ్లేషణపై దృష్టి

“మునుగోడు ఉపఎన్నిక సమయంలో మునుగోడు శివార్లలో రూ.కోటి పట్టుకోగలిగాం. ఎస్ఐబీలో ఫోన్ ట్యాపింగ్ అవుతోందన్న భయంతో చాలామంది రాజకీయ నాయకులు, ఉన్నతాధికారులు, న్యాయవ్యవస్థకు చెందినవారు వాట్సప్, సిగ్నల్, స్నాప్‌చాట్ లాంటి సామాజిక మాధ్యమ ప్లాట్‌ఫాంలను వినియోగించేవారు. ఇంటర్నెట్ కాల్స్‌ను పర్యవేక్షించేందుకు ఇంటర్నెట్ ప్రొటోకాల్ డేటా రికార్డ్స్(ఐపీడీఆర్) విశ్లేషణపై ప్రభాకర్‌రావు, ప్రణీత్‌రావు దృష్టి సారించారు.

భారాస ప్రభుత్వ విధానాలను ట్రోల్ చేసే వ్యక్తుల ఫోన్లపై ప్రణీత్‌రావు బృందం నిఘా పెట్టేది. అనంతరం టాస్క్‌ఫోర్స్, ఎస్‌వోటీ బృందాలతో క్షేత్రస్థాయి ఆపరేషన్లు నిర్వహించేవారు. భారాసను ఇబ్బందిపెట్టే విద్యార్థి సంఘాల నేతల ఫోన్లనూ ట్యాప్ చేసేవారు. భారాస ఇబ్బందుల్లో ఉన్న సమయాల్లో బయటపడేసేందుకు ఫోన్ ట్యాపింగ్ సమాచారం ఆధారంగా ఆపరేషన్లు చేపట్టేవారు. ఈటల రాజేందర్ భారాస నుంచి సస్పెండ్ అయినప్పుడు.. హుజూరాబాద్ ఉప ఎన్నికప్పుడు.. టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీపై నిరుద్యోగ యువత ఆందోళనలు నిర్వహించినప్పుడు.. అదే సమయంలో కేటీఆర్ కామెంట్లపై ఆందోళనలు జరిగినప్పుడు.. మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో ఎమ్మెల్యేలకు ఎర కేసు లాంటి సందర్భాల్లో క్షేత్రస్థాయిలో పోలీసులకు సమాచారం చేరవేసి.. పరిస్థితి అదుపులోకి తెచ్చే ప్రయత్నం జరిగేది.

## నరేంద్రమోడీకి ప్రజలతో సంబంధం లేదు

**లక్నో:** దేశ ప్రజలకు సేవ చేసేందుకు ఆ పరమాత్మే తనను పంపారని ప్రధాని నరేంద్ర మోడీ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ స్పందించారు. మంగళవారం ఉత్తరప్రదేశ్‌లోని డియోరియాలో జరిగిన ఎన్నికల ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ.. ’మనలో ప్రతి ఒక్కరూ జీవసంబంధమైన వారు. కానీ నరేంద్ర మోడీ జీవసంబంధమైన వారు కాదు. సేవ చేయడానికి ఆయనను పరమాత్మ పంపారు. అయితే రైతులు, కార్మికులకు సేవ చేసేందుకు పరమాత్మ ప్రధాని నరేంద్ర మోడీని పంపలేదు. కానీ అంబానీ, అదానీలకు సాయం చేయడానికే పరమాత్మ ఆయనను పంపారు’ అని ఆయన ఎద్దేవా చేశారు. నిజంగా పరమాత్మ మోడీని పంపి ఉంటే ఆయన పేదలు, రైతులకు సాయపడేవారని రాహుల్ చెప్పారు. బడా పారిశ్రామికవేత్తలు, సంపన్నుల సేవలో మోడీ తరిస్తున్నారని ఆయన మండిపడ్డారు. ధరల పెరుగుదల, నిరుద్యోగం వంటి ప్రజా సమస్యల్ని కాషాయనేతలు విస్మరిస్తున్నారని రాహుల్ ఆరోపించారు.

## ఆదిలాబాద్‌లో రైతన్నలపైన లాఠీచార్జి

**హైదరాబాద్:** ఆదిలాబాద్‌లో రైతన్నలపైన లాఠీచార్జిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. రైతన్నలపైన దాడి చేసిన ప్రభుత్వం వెంటనే క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రైతన్నలపైన దాడులు జరుగుతుంటే ముఖ్యమంత్రి ఇతర రాష్ట్రాల్లో ఎన్నికల ప్రచారం, ఢిల్లీ పర్యటనలో బిజీగా ఉండడం సిగ్గుచేటు అని కేటీఆర్ మండిపడ్డారు. రాజకీయాలు పక్కన పెట్టి రైతన్నల సమస్యలను పట్టించుకోవాలని ముఖ్యమంత్రికి కేటీఆర్ సూచించారు. ఐదు నెలల్లోనే రాష్ట్రం వ్యవసాయ సంక్షోభంలో కూరుకుపోవడం ముమ్మాటికి ప్రభుత్వ పరిపాలన వైఫల్యమే. రాష్ట్రంలో రైతన్నల సమస్యలపైన ముఖ్యమంత్రి వెంటనే ఒక ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించాలి. రైతన్నలపైన లాఠీచార్జ్ చేసిన అధికారులపైన కేసులు నమోదు చేసి, చర్యలు తీసుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రైతన్నలపైన ప్రభుత్వ దాడులు ఇలానే కొనసాగితే బీఆర్ఎస్ పార్టీ ఊరుకోదని కేటీఆర్ హెచ్చరించారు.

విత్తనాల కోసం బారులు తీరిన రైతన్నలపై లాఠీచార్జ్ అత్యంత దారుణం అన్న కేటీఆర్, ఇది రైతన్నలపైన ప్రభుత్వ దాడి అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఐదు నెలల్లో రాష్ట్ర వ్యవసాయాలను ముఖ్యంగా రైతన్నల పరిస్థితి పూర్తిగా దిగజారి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతన్నలకు కావాల్సిన సాగునీటి నుంచి మొదలుకొని, రైతుబంధు పెట్టుబడి సహాయం వరకు, చివరికి కనీసం విత్తనాలు అందించలేని దుర్మార్గపూరిత ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. మార్పు తెస్తాం, ప్రజాపాలన అందిస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ రైతన్నలపైన లాఠీఛార్జ్ పేరుతో దాడులు చేయడమే కాంగ్రెస్ పార్టీ తీసుకువస్తామన్న మార్పా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. గత పది సంవత్సరాలుగా రాష్ట్ర రైతాంగం ఎలాంటి ఆందోళన పడకుండానే విత్తనాలు, ఎరువులు, 24 గంటల ఉచిత విద్యుత్తు ఇలా తమకు కావాల్సిన అన్నింటిని సాఫీగా

అందుకున్నదని, కేవలం 5 నెలల్లోనే పరిస్థితి పూర్తిగా తారుమారు అయిందన్నారు. ఇది పూర్తిగా ప్రభుత్వ పరిపాలన వైఫల్యం అని కేటీఆర్ మండిపడ్డారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రైతన్నలు పండించిన ధాన్యం కొనుగోలు చేయడంలో పూర్తిగా విఫలమైంది, మరోవైపు విత్తనాలు కూడా అందించలేని నిస్సహాయ స్థితికి చేరుకుందని కేటీఆర్ విమర్శించారు. ఞాష్ట్ర ప్రభుత్వం రైతన్నలపై చేసిన లాఠీ చార్జ్ పట్ల వెంటనే క్షమాపణ చెప్పాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రైతన్నలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ, వ్యవసాయ వ్యవసాయ సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న ఈ సందర్భంలో, ముఖ్యమంత్రి ఎన్నికల ప్రచారం పేరిట, ఢిల్లీ పర్యటన పేరిట రైతాంగాన్ని పట్టించుకోకపోవడం పైన కేటీఆర్ మండిపడ్డారు. ఇప్పటికైనా రాజకీయాలు పక్కన పెట్టి రైతు సమస్యల పైన దృష్టి సారించాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు వ్యవసాయ శాఖ మంత్రి రాష్ట్రంలో విత్తనాల కొరత, పంపిణీ, ప్రభుత్వ వైఫల్యంపైన వెంటనే ఒక ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి రైతన్నల కష్టాలు తొలగించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈరోజు రైతన్నలపైన లాఠీ చార్జ్ చేసిన పోలీస్ అధికారుల పైన వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని కేటీఆర్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. రైతన్నలపైన ప్రభుత్వం ఇలా లాఠీ చార్జీల పేరుతో దాడులకు పాల్పడితే ఊరుకునేది లేదని? రాష్ట్ర రైతన్నలకు అండగా ఉంటామని, అవసరమైతే పార్టీ తరఫున విస్తృతమైన నిరసనగా కార్యక్రమాలకు పిలుపునిస్తామని కేటీఆర్ ప్రభుత్వానికి హెచ్చరించారు.

## బెంగాల్‌లో భారీ మెజారిటీ మాదే..

కోల్‌కతా, దేశంలో సార్వత్రిక ఎన్నికలు దాదాపు క్లయిమాక్స్‌కు చేరాయి. జూన్ ఒకటిన చివర దశ పోలింగ్ జరగనుంది. దీంతో ఏడు విడతల పోలింగ్ జరిగినట్టే. ఎన్నికల నోటిఫికేషన్ ముందు నుంచి రోజుకు రెండు సభలకు హాజరవుతున్నారు ప్రధాని నరేంద్రమోదీ. ఈ క్రమంలో పార్టీ విజయావకాశాలపై ఓ న్యూస్ ఏజెన్సీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో కీలక విషయాలను వెల్లడించారు. దేశంలోని వివిధ రాష్ట్రాలను పరిశీలిస్తే బెంగాల్‌లో ఈసారి బీజేపీ ఎక్కువ సీట్లను గెలుచుకుంటుందన్నా రు. అక్కడ వార్ వన్ సైడ్ ఉండబోతున్నట్లు మనసులోని మాట బయటపెట్టారు. ఒకప్పుడు తమ పార్టీకి అక్కడ ముగ్గురు ఎమ్మెల్యేలు మాత్రమే ఉండేవారన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో తాము 80 సీట్లు వరకు గెలుచుకున్నామని తెలిపారు. గత లోక్‌సభ ఎన్నికల్లో భారీగా సీట్లను గెలుచుకున్నామని వివరించారు.

**కోల్‌కతా:** తృణమూల్‌కు న్యాయస్థానాలంటే లెక్కలేదని, కోర్టు తీర్పులను ఖాతరు చేయడం లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విమర్శించారు. పశ్చిమబెంగాల్‌లోని జాదవ్‌పూర్, బారాసత్‌లో మంగళవారంనాడు సుడిగాలి ప్రచారంలో తృణమూల్ కాంగ్రెస్‌పై నిప్పులు చెరిగారు. కోర్టుల తీర్పులను అమలు చేసేది లేదని టీఎంసీ చెబుతుండటంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తమకు అనూకూలంగా తీర్పులు ఇవ్వని న్యాయమూర్తులపై గూండాలను సైతం ఉసిగొలుపుతారా? అని ప్రశ్నించారు.పశ్చిమబెంగాల్‌లో 2010 నుంచి వివిధ వర్గాలకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఓబీసీ స్టాటస్‌ను కోల్‌కతా హైకోర్టు ఇటీవల తోసిపుచ్చింది. ఈ తీర్పును మమతా బెనర్జీ తప్పుపట్టారు. తీర్పు తమకు ఆమోదయోగ్యం కాదన్నారు. కోర్టు తీర్పుపై బీజేపీ ప్రభావం కనిపిస్తోందని ఆరోపించారు2010 తర్వాత మంజూరు చేసిన ఈబీసీ సర్టిఫికెట్లు చెల్లవంటూ కోల్‌కతా హైకోర్టు తీర్పు ఆమోదయోగ్యం కాదని టీఎంసీ ప్రకటించడం తనకు దిగ్భాం÷-రతి కలిగించిందని ఎన్నికల ప్రచార సభలో మోదీ చెప్పారు. తమ మోసాలు, అబద్దాలు బహిర్గతం కావడం టీఎంసీకి ఇష్టం ఉండదని, న్యాయవ్యవస్థ పట్ల, రాజ్యాంగం పట్ల వారికి విశ్వాసం లేదా? అని ప్రశ్నించారు. తమ మోసాలు బయటపెట్టిన న్యాయమూర్తులపై కూడా గూండాలను ఉసిగొల్పుతారా అనేది తాను తెలుసుకోవాలనుకుంటున్నానని అన్నారు. కేవలం తమ ఓటు బ్యాంకును కాపాడుకునేందుకే రామకృష్ణ మిషన్, భారత్ సేవాశ్రమ్ సంఘ్ సాధువులకు వ్యతిరేకంగా మమతా బెనర్జీ ఇటీవల కామెంట్లు చేశారని మోదీ తప్పుపట్టారు.

# ఫోన్ ట్యాపింగ్ పై మౌనమెందుకు ?



సమకూర్చడం సహా మొత్తం వ్యవహారాన్ని అందెశ్రీకే అప్పగించామన్నారు. కీరవాణి వ్యవహారంతో తనకు సంబంధం లేదని.. ఎవరితో సంగీతం చేయించుకోవలనేది అందే శ్రీ నిర్ణయనికే వదిలేశామని చెప్పారు. రాజముద్ర రూపకల్పనకు బాధ్యత ఇచ్చింది ఫైన్ ఆర్ట్ కాలేజ్ ప్రిన్సిపల్ ఆయన తెలంగాణ నిజామాబాద్ బిడ్డ అని సీఎం పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో పొరుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌లో అంత హింస జరిగిన తెలంగాణలో ఒక్క ఘటన కూడా చోటు చేసుకోలేదు.. రాజకీయ ప్రత్యర్థులు సైతం విమర్శించడానికి వీలు లేకుండా పకడ్బందీగా ఎన్నికల నిర్వహణ పూర్తి చేశాం.. అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తాము అధికారంలోకి వచ్చాక ఎన్నో వేడుకలు జరిగాయని.. ఎక్కడ హింసకు తావు లేకుండా శాంతి భద్రతలు చూసుకున్నాం అంటూ పేర్కొన్నారు. రాష్ట్ర చిహ్నంలో రాచరికపు పోకడలు ఉండకూడదన్నదే తమ విధానమన్నారు. తెలంగాణ అంటేనే రాచరికానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటాలు గుర్తొస్తాయ్.. అందుకే రాష్ట్ర కొత్త చిహ్నాన్ని రూపొందిస్తున్నామన్నారు. కొత్త చిహ్నాం పనిని ఫైన్ ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపల్‌కు, కళాకారులకు

అప్పగించామన్నారు. తెలంగాణ రాష్ట్ర గీతానికి స్వరకల్పన చేసే పనిని అందెశ్రీకి అప్పగించామని.. ఎవరితో సంగీతం చేయించుకుంటారో తమకు సంబంధం లేదన్నారు. జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు సోనియా గాంధీకి ఆహ్వానం అందిస్తున్నామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కాళేశ్వరంపై సాంకేతిక నిపుణుల సూచనల మేరకు ముందుకెళ్తామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. జ్యూడీషియల్ విచారణ మూడు బ్యారేజీలకే పరిమితమని.. కాళేశ్వరం, మేడిగడ్డ, సుందిళ్లపై న్యాయ విచారణ జరుగుతోందన్నారు. నివేదిక తర్వాత తదుపరి నిర్ణయం ఉంటుందన్నారు.

# బిఆర్ఎస్ ఆధ్వర్యంలో దశాబ్ది ఉత్సవాలు

**మూడ్రోజుల వేడుకలకు కెసిఆర్ ఆదేశాలు**


**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించాలని నిర్ణయించింది. పార్టీ అధ్యక్షుడు కెసిఆర్ ఆదేశాలతో మూడురోజులు వివిధ కార్యక్రమాలు చేపడతారు. జూన్ 1 నుంచి 3వ తేదీ వరకు మూడురోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా ఈ వేడుకలను నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా మూడురోజుల కార్యక్రమాలను పార్టీ ప్రకటించింది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2న తెలంగాణభవన్‌లో నిర్వహించే ముఖ్య కార్యక్రమానికి కేసీఆర్ హాజరుకానున్నారు. ఈ వేడుకల్లో తెలంగాణ కోసం ప్రాణాలు అర్పించిన అమరులను స్మరించుకోనున్నారు. వారి త్యాగాలను గుర్తు చేసుకో నున్నారు. దశాబ్దకాలంపాటు ప్రగతిని సాధించి దేశానికే ఆదర్శంగా తెలంగాణను నిలిపిన ఘనత గత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని కేసీఆర్ పునరుద్ఘాటించారు. ఈ చారిత్రక సందర్భంలో దశాబ్ది ముగింపు వేడులను ఘనంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి దాకా కార్యకర్తలు, పార్టీ అందించే సూచనలను అనుసరించి ముగింపు వేడుకల్లో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. జూన్ 1న వనివారం గన్‌పార్ అమరవీరుల స్థూపం నుంచి ట్యాంక్‌బండ్‌పై ఉన్న అమరజ్యోతి వరకు రాత్రి 7 గంటలకు క్యాండిల్ ర్యాలీ నిర్వహిస్తారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణత్యాగాలు చేసిన అమరులకు పుష్పాంజలి ఘటించి, ఘనంగా నివాళులు అర్పిస్తారు. జూన్ 2 ఆదివారం తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావించి దశాబ్ది కాలం గడుస్తున్న నేపథ్యంలో ముగింపు వేడుకల సభను పార్టీ



కేంద్ర కార్యాలయం తెలంగాణభవన్‌లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధ్యక్షతన నిర్వహిస్తారు. అదేరోజు హైదరాబాద్‌లో పలు దవాఖానాలు, అనాథ శరణాలయాల్లో పార్టీ ఆధ్వర్యంలో పండ్లు, మిఠాయిలు పంపిణీ చేస్తారు. సోమవారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాల్లో తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను, జాతీయ జెండాను ఎగరవేస్తారు. ఆయా జిల్లాల్లోని దవాఖానలు, అనాథ శరణాలయాల్లో స్వీట్లు, పండ్లు పంపిణీ చేస్తారు. ఈ కార్యక్ర మాల్లో పార్టీ కార్యకర్తలు, నాయకులు ఎక్కడిక్కడ పాల్గొనాలని సూచించారు.

# కొండగట్టు ఆంజనేయస్వామి దేవాలయానికి పోటెత్తిన భక్తులు

**కొండగట్టు,:** కొండగట్టులో కొలువైన శ్రీ ఆంజనేయస్వామి దేవాలయానికి భక్తులు పోటెత్తారు. ఆంజనేయస్వామికి ప్రీతికరమైన రోజు మంగళవారం. అలాగే వేసవి సెలవు రావడంతోపాటు హనుమాన్ జయంతికి ముందే స్వామి వారి భక్తులు దీక్షలు విరమిస్తున్నారు. దీంతో కొండగట్టు ఆలయం భక్తుల రద్దీతో కిక్కిరిసిపోయింది. ఆ క్రమంలో భక్తులతో క్యూ కాంప్లెక్స్‌లు నిండిపోయాయి. భక్తుల జై శ్రీరామ నినాదాలతో కొండగట్టు ప్రాంతం మార్మోగుతుంది. ఇక భక్తుల రద్దీతో కొండగట్టులో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. మరోవైపు భక్తుల రద్దీ దృష్ట్యా బుధవారం నుంచి ఆర్జిత సేవలు రద్దు చేస్తున్నట్లు దేవాలయం అధికారులు వెల్లడించారు.



# తారెత్తిస్తున్న ఎండలు..



**న్యూఢిల్లీ:** దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో ఎండలు తారెత్తిస్తున్నాయి. ఉదయం నుంచే భానుడు భగభగమండిపోతున్నాడు. ఇంట్లో నుంచి బయటకు రావాలంటేనే హడలెత్తిపోతున్నారు. సూర్యుడు సుర్రుమంటున్నాడు. ఒకవైపు వేడి.. ఇంకోవైపు ఉక్కపోతతో అల్లాడిపోతున్నారు. ఇక పిల్లలు, వృద్ధులు ఎండివేడిమికి ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. పలు రాష్ట్రాల్లో భారీ స్థాయిల్లో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో 48 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. దీంతో రాజధానిలో ప్రజలు హడలెత్తిపోతున్నారు. తాజా ఉష్ణోగ్రతల నేపథ్యంలో 7 రాష్ట్రాలకు కేంద్ర వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. రాజస్థాన్, పంజాబ్, హర్యానా, చండీఘర్, ఢిల్లీ, వెస్ట్ ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో వచ్చే ఐదు రోజుల పాటు రెడ్ అలర్ట్ జారీ చేసింది. విదర్భ, ఈస్ట్ ఉత్తరప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, బీహార్, జార?ండ్, ఒడిశా రాష్ట్రాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ అయింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. అవసరమైతే తప్ప బయటకు వెళ్లొద్దని స్పష్టం చేసింది.విదర్భలో రాబోయే 5 రోజులు పొడి వాతావరణం ఉంటుందని.. మరి కొన్ని నగరాలు 45 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతను నమోదవుతాయని వాతావరణ శాఖ తెలిపింది. విదర్భలో 47.1 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. నాగ్‌పూర్‌లో 45.6 డిగ్రీల సెల్సియస్‌ను తాకింది. గత పదేళ్లలో ఈ స్థాయిలో ఉష్ణోగ్రత నమోదు కావడం ఇదే. అకోలా, అమరావతి, యావత్మాల్‌లో ఉష్ణోగ్రతలు దాదాపు 45 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యాయి. ఈ సంవత్సరం దేశవ్యాప్తంగా సాధారణ రుతుపవనాలు ముందే వస్తున్నాయి.. దీని వల్ల ఎక్కువ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖతెలిపింది. ఉత్తర, ఈశాన్య రాష్ట్రాల్లోని కొన్ని రాష్ట్రాల్లో రుతుపవనాల ప్రభావం తక్కువగా ఉండవచ్చని ఐఎండీ అధికారులు చెప్పుకొచ్చారు. జూన్, సెప్టెంబర్ మధ్య దేశవ్యాప్తంగా సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. అలాగే, జమ్మూ కాశ్మీర్, లడఖ్, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్‌లోని గంగా ప్రాంతం, దక్షిణ ఛత్తీస్‌గఢ్, ఈశాన్య రాష్ట్రాల్లోని అనేక ప్రాంతాల్లో సాధారణ వర్షపాతం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని చీఫ్ చెప్పారు. కాగా, జూన్– సెప్టెంబర్ మధ్య సగటు (ఎల్‌పీఏ)లో 106 శాతం వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండి చీఫ్ మృత్యుంజయ్ మహపాత్ర తెలిపారు. ఢిల్లీ, హర్యానా, రాజస్థాన్, పంజాబ్, పశ్చిమ ఉత్తరప్రదేశ్ సహా వాయువ్య భారతదేశంలో సాధారణ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. ఇక, వర్షాధార వ్యవసాయ రంగంలో కూడా సాధారణం కంటే ఎక్కువ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఇందులో రాజస్థాన్, గుజరాత్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, బీహార్, జార?ండ్, ఒడిశా రాష్ట్రాలు ఉన్నాయి.జూన్ 1 నుంచి సెప్టెంబర్ 30వ తేదీ మధ్య దేశం మొత్తం 87 సెంటీ మీటర్ల సగటు వర్షపాతం నమోదు అవుతుందని ఐఎండీ చీఫ్ మహాపాత్ర చెప్పారు. మధ్య భారతం, దక్షిణ ద్వీపకల్పంలో సాధారణం కంటే ఎక్కువ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. నైరుతి రుతుపవనాలు దక్షిణ, తూర్పు మధ్య బంగాళాఖాతంలోని చాలా ప్రాంతాలకు విస్తరించాయని పేర్కొన్నారు. రాబోయే ఐదు రోజులలో రుతుపవనాలు దక్షిణ అరేబియా సముద్రంలోని మరికొన్ని ప్రాంతాలు, కేరళ, తమిళనాడు, పుదుచ్చేరిలోని కొన్ని ప్రాంతాల్లో ఈశాన్య రాష్ట్రాలలోకి ప్రవేశించడానికి అనుకూలమైన పరిస్థితులు ఏర్పాడుతాయి.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**వేములపల్లి,మే 28,మన సాక్షి:**

కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మాలికాంతారెడ్డి తండ్రి సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మాలి సత్తిరెడ్డి అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి,డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ లు మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారు సత్తిరెడ్డి మృతి దేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన ఆయన వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకుడు స్కైలాబ్ నాయక్, డిసిసి ఉపాధ్యక్షుడు రావు ఎల్లారెడ్డి , పుట్టల కురుపయ్య, బుసిరెడ్డి వెంకటరెడ్డి ,రేగటి రవీందర్ రెడ్డి , పేరెల్లి నగేష్, బీరెల్లి సతీష్ రెడ్డి పుట్టల శ్రీనివాస్ , బొంగర్ల వినోద్ , పుట్టల పెద్ద వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాడి..

### - దుబ్బాక ఎస్సై వి.గంగరాజు

**దుబ్బాక, మే 28, మనసాక్షి:**




సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని దుబ్బాక ఎస్సై వి.గంగరాజు స్పష్టం చేశారు. దుబ్బాక పోలీస్ పరిధిలో లో సైబర్ నేరాల పట్ల ప్రజలు, విద్యార్థులు, యువతకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో దుబ్బాక మున్సిపాలిటీ పట్టణంలోని శివాజీ విగ్రహం వద్ద బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై గంగయ మాట్లాడుతూ.... సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ పూర్తిగా అవగాహన కలిగి ఉండి, తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నేటి ఆధునిక యుగంలో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్న కొద్దీ సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రజలు తమ వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలు అపరిచిత వ్యక్తులకు తెలపవద్దని సూచించారు. ఫోన్‌లలో ఓటీపీ, ఓఎల్ఎక్స్, పేటీఎం, గూగుల్ పే, ఫోన్ పే, కేవైసీలను అప్‌డేట్ చేయమని వచ్చే మెసేజ్‌లకు స్పందించవద్దన్నారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 ట్రోల్‌ఫ్రీ నెంబర్ కు డయల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. సైబర్ నేరగాళ్లు చూపే అత్యాశకు ఆశపడి ఎంతోమంది లక్షలాది రూపాయలను పోగొట్టుకున్నారని చెప్పారు. అత్యాశకు వెళ్లి ఆర్థికంగా నష్టపోవద్దని పేర్కొన్నారు.

## విత్తన కొనుగోళ్లపై అవగాహన ..!

**కంగ్టి, మే 28, మన సాక్షి :-**



విత్తనాల కొనుగోలు విషయంలో రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఏవో ప్రవీణ్ చారి అన్నారు. సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని చౌకన్ పల్లి గ్రామంలో మంగళవారం విత్తన కొనుగోలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వదులుగా ఉన్న సంచుల్లో ఉన్న విత్తనాలు కొనుగోలు చేరాలని, విత్తనాలు కొనుగోలు చేసిన దుకాణం నుంచి తప్పకుండా రసీదు తీసుకోవాలన్నారు. విత్తన ప్యాకెట్ బిల్లును కొంతకాలం పూర్తయ్యే వరకు భద్రంగా ఉంచుకోవాలన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన అధీకృత హీరోల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని ప్యాక్ చేసిన లేబుల్ చేసిన విత్తనాలను కొనుగోలు చేయాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో నాగేందర్ రైతులు తదితరులు ఉన్నారు.

## అధికృత డీలర్ల వద్దనే విత్తనాలు కొనాలి

**రంగారెడ్డి జిల్లా, మాడ్గుల, మే 28: మనసాక్షి :**



రాష్ట్ర ప్రభుత్వం నుంచి గుర్తింపు పొందిన అధికృత డీలర్ల వద్దనే రైతులు విత్తనాలు కొనుగోలు చేయాలని వ్యవసాయ అధికారులు సూచించారు. మాడ్గుల మండలంలోని మాడ్గుల, కలకొండ, బ్రాహ్మణపల్లి, అందుగుల, ఇర్విన్, నాగిళ్ల రైతు వేదికల పరిధిలో మంగళవారం వ్యవసాయ అధికారులు విత్తనాల కొనుగోలు పై రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించారు. ఆయా గ్రామాలలో రైతులకు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తల పై వ్యవసాయ శాఖ విస్తీర్ణ అధికారులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ విస్తీర్ణ అధికారులు రాధమ్మ,రాజేష్,వాహిని, జ్యోత్స్న,భూదేవి,నవ్య,గోవర్ధన్,రైతులు పాల్గొన్నారు

## రామ్ తీర్థ గ్రామాన్ని సందర్శించిన డిపిఓ



**కంగ్టి, మే 28, మన సాక్షి :-**

సంగారెడ్డి జిల్లా పంచాయతీ అధికారి సాయిబాబా మంగళవారం కంగ్టి మండల పరిధిలోని రామ్ తీర్థ గ్రామాన్ని సందర్శించారు.తెలంగాణ క్రీడా ప్రాణం, వైకుంఠధామం, కంపోస్ట్ షెడ్ల, నర్సరీని పరిశీలించారు. ఈ సందర్భంగా డిపిఓ మాట్లాడుతూ .... వెంటనే వాటన్నింటిని ఉపయోగంలోకి తీసుకురావాలని పంచాయత్ కార్యదర్శి లోక్య నాయక్ ఆయన సూచించారు. మొక్కల పెంపకంపై నర్సరీలో తీసుకుంటున్న చర్యలపై సంబంధిత ఈజీఎస్ అధికారులతో మాట్లాడి ఆయన తెలుసుకున్నారు. వచ్చే వర్షాకాలంలో మొక్కలు నాటేందుకు మొక్కల పెంపకం వేగవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో డిఎల్పిఓ సంజీవరావు, ఎంపిడిఓ సత్తయ్య, ఎంపిఓ వినోద్ కుమార్, గ్రామపంచాయతీ కార్యదర్శి లోక్య నాయక్ తదితరులు ఉన్నారు.

# తాగునీటి కోసం రోడ్డెక్కిన కాలనీ వాసులు



### హైదరాబాద్ బోధన్ ప్రధాన రహదారి పై రాస్తారోకో

**నాగిరెడ్డిపేట్, మే,28,మన సాక్షి:-**

నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోనీ సాయి నగర్ కాలనీలో గత నాలుగు రోజుల నుంచి తాగునీటి సరఫరా పూర్తిగా నిలిచిపోవడంతో గ్రామ పంచాయతీ అధికారులకు తెలిపినా వారు స్పందించక పోవడంతో మంగళవారం కాలనీ వాసులు రోడ్డెక్కి ఆందోళన చేశారు. హైదరాబాద్ ం బోధన్ ప్రధాన రహదారిపై ఖాళీ బిందెలతో బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ... కాలనీలో గత నాలుగు రోజుల నుంచి మంచినీటి సరఫరా లేకపోవడంతో తాగు నీటి సమస్యను పరిష్కరించాలని స్థానిక పంచాయతీ కార్యదర్శి కిష్టయ్యను కోరినట్టు, తాగునీటి సరఫరా విషయంపై పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారని , తాగు నీళ్లు వచ్చేటప్పుడు వస్తాయని మీ ఇష్టం ఎవరికి ఫిర్యాదు చేస్తారో చేసుకోమని నిర్లక్ష్యంగా సమాధానమిచ్చినట్టు కాలనీవాసులు తీవ్రంగా మండిపడ్డారు, పంచాయతి కార్యదర్శి కిష్టయ్య పై వెంటనే తగు చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు అధికారులను కోరారు, త్రాగునీటి సరఫరా విషయంపై ఎల్లారెడ్డి డీఎల్పీవో సురేందర్ సంప్రదించగా కాలనీలో ఓ గంట వ్యవధిలో నీళ్ల ట్యాంకర్ ను పంపించి త్రాగు నీటి సమస్యను తీరుస్తామని, సెక్రెటరీ పై తగు చర్యలు తీసుకునేలా చూస్తామని వెల్లడించడంతో కాలనీవాసులు ధర్నాను విరమించారు.

**ఆందోళనతో తక్షణమే స్పందించిన అధికారులు..!**

మండల కేంద్రంలోని సాయి నగర్ కాలనీలో తాగు నీటి సమస్యను మండల అధికారులు తక్షణమే స్పందించి పరిష్కరించారు. పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యం వల్లనే త్రాగునీటి సమస్య పరిష్కారం జరగలేదని కాలనీ వాసులు మంగళ వారం

ఉదయం మండల కేంద్రంలో రాస్తారోకో చేయడంతో అధికారులు వెంటనే స్పందించారు. చెడిపోయిన బోరు మోటర్ ను వెంటనే మరమ్మతులు చేసి బిగించారు, దీంతో తాగునీటి సరఫరా పునరుద్ధరణ

అయ్యింది. గత నాలుగు రోజులుగా త్రాగు నీటి కోసం అవస్థలు పడ్డ కాలనీ వాసులు ఊపిరి పీక్చుకున్నారు. అధికారులు స్పందించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పర్బన్న, ఎంపీవో ప్రకాష్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, వినోద్, స్థానిక పంచాయతీ కార్యదర్శి కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు,



## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

### ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళి అర్పించిన కుటుంబ సభ్యులు

### బాకృష్ణ, జూనియర్ ఎన్టీఆర్ తదితరుల నివాళి

**హైదరాబాద్,:** దివంగత నటుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 101

జయంతి వేడుకలు తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా జరిగాయి. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆయన అభిమానులు, టీడీపీ నేతలు నివాళు లర్పించారు. ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు, ఆయా పార్టీల నాయకులు ఎన్టీఆర్‌కు ఘన నివాళులర్పించారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్ వద్దకు వచ్చి పుష్పాంజలి ఘటించారు. నందమూరి బాలకృష్ణ, పురంధేశ్వరి, జూనియర్ ఎన్టీఆర్, సహా ఇతర కుటుంబ సభ్యులు ఎన్టీఆర్ ఘాట్ వద్దకు వచ్చి నివాళులర్పించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలదండ వేసి నమస్సులర్పించారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ ఎన్టీఆర్ సేవలను స్మరించుకున్నారు. తెలుగువారి ఘనకీర్తి.. తెలుగువారికి స్ఫూర్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, నందమూరి రామకృష్ణ ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళురల్పించారు. ప్రపంచ వ్యాప్తంగా అన్న అని పిలిపించుకున్న ఏకైక నేత ఎన్టీఆర్ అని రామకృష్ణ పేర్కొన్నారు. దాతల సాయంతో తిరుమలలో నిత్య అన్నదానానికి ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారని అన్నారు. సంక్షేమ పథకాలతో పేదల జీవితాలను మార్చిన నేత ఎన్టీఆర్ అని కీర్తించారు.

రాజకీయాలకు సరికొత్త నిర్వచనం చెప్పిన నేత ఎన్టీఆర్ అని దుగ్గుబాటు పురందేశ్వరి అన్నారు. ఎన్టీఆర్‌తోనే తెలుగువారి సత్తా ప్రపంచానికి తెలిసిందన్నారు. సంక్షేమానికి నాంది పలికిన నాయకుడు ఎన్టీఆర్ అని.. ఎన్టీఆర్ అంటే సినీ, రాజకీయ రంగంలో ప్రభంజనం అని పేర్కొన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో ముందుకు వెళతామన్నారు. ఆయా రాజకీయ పార్టీలకు చెందిన నేతలు కూడా ఎన్టీఆర్ ఘాట్ వద్దకు చేరుకుని నివాళు రల్పించారు. ఎన్టీఆర్ ఘాట్ వద్ద రఘురామకృష్ణం రాజు నివాళు లర్పించారు. చంద్రబాబు నాయకత్వంలో టీడీపీ విజయం సాధించబోతోందన్నారు. ఏడు రోజుల్లో ఏపీలో టీడీపీ అధికారం చేపట్టబోతోందన్నారు. తనకు ఊహ తెలిసినప్పటి నుంచి తాను ఎన్టీఆర్ అభిమానిని అని అన్నారు. 1991లో ఎన్టీఆర్‌ను కలిసిన సందర్భం తన జీవితంలో మధురమైన క్షణాలు అని రఘురామ పేర్కొన్నారు. ఎన్టీఆర్ మాదిరి మానవత్వం ఉన్న నేతలు శతాబ్దంలోనే లేరన్నారు. రాజకీయాల్లో ఎన్టీఆర్‌ది అతిపెద్ద స్థాయి అని.. ఎన్టీఆర్‌కు కేంద్రం భారతరత్న ఇచ్చి గౌరవిస్తోందన్న నమ్మకం తనకుందన్నారు. అంబేద్కర్, పూలే మాదిరి.. ఎన్టీఆర్ జయంతిని కూడా రెండు రాష్ట్రాలప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని రఘురామ డిమాండ్ చేశారు. టీడీపీ నేత కంభంపాటి రామ్మోహనరావు ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళులర్పించారు.

## ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వడం సముచితం

### నివాళి సందర్భంగా చిరంజీవి పోస్ట్

**హైదరాబాద్:** లెజెండ్ నందమూరి తారక రామారావుకు అత్యున్నత పురస్కారం రావాలని మెగాస్టార్ చిరంజీవి ఆకాక్షించారు. విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నటరత్న నందమూరి తారక రామారావు 101వ జయంతిని పురస్కరించుకుని ఎన్టీఆర్‌ను స్మరించుకున్నారు చిరంజీవి. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా చేసిన పోస్ట్ వైరల్ అవుతోంది. ముఖ్యంగా ఎన్టీఆర్‌ను 'భారతరత్న' పురస్కారంతో గౌరవించాలని మరోమారు చిరంజీవి ఈ ట్వీట్‌లో పేర్కొనడం విశేషం. ఎందుకంటే, ఇంతకుముందు పలుమార్లు కూడా ఆయన ఇదే విషయాన్ని ప్రస్తావించారు. తనకు పద్మవిభూషణ్ వచ్చిన సందర్భంలోనూ ఎన్టీఆర్ పేరు ప్రస్తావించి, ఆయనకు 'భారతరత్న'తో గౌరవించాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 'కొందరి కీర్తి అజరామరం. తరతరాలు శాశ్వతం. భావితరాలకు ఆదర్శం. నందమూరి తారక రామారావుగారిని ఈ రోజు గుర్తుచేసుకుంటూ, వారు ప్రజా జీవితంలో చేసిన సేవలకు భారతరత్న పురస్కారం సముచిత గౌరవం అని భావిస్తున్నాను. తెలుగు వారి ఈ చిరకాల కోరికని కేంద్ర ప్రభుత్వం తప్పక మన్నిస్తుందని ఆశిస్తున్నాను..' అంటూ చిరంజీవి పేర్కొన్నారు. చిరంజీవి చేసిన ఈ పోస్ట్‌కు నెటిజన్లు కూడా రియాక్ట్ అవుతున్నారు. చిరంజీవిపై ప్రశంసలు కురిపిస్తున్నారు.

## మజ్జిగ పంపిణీ




**నేలకొండపల్లి, మే 28 మన సాక్షి :**

భక్తరామదాసు సర్వీస్ సోసైటీ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం ను నిర్వహించారు. సోసైటీ ప్రధాన కార్యదర్శి తెల్లగొర్ల లింగస్వామి కుమార్తె తెల్లగొర్ల సౌమ్య పుట్టిన రోజు సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలో సోసైటీ వారి చలి వేంద్రలో మజ్జిగ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు పొన్నగాని శ్రీనివాస్ మాట్లాడారు.... సోసైటీ ఆధ్వర్యంలో గత 37 రోజుల నుంచి చలివేంద్రంలో ప్రజలకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం ను చేపట్టినట్లు తెలిపారు. చలివేంద్రం ద్వారా వేసవి లో ప్రజల దాహార్తిని తీర్చేందుకు కృషి చేసినట్లు తెలిపారు. అందుకు సహకరిస్తున్న దాతలకు ధన్యవాదాలు తెలిపారు. సోసైటీ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పేర్కోన్నారు. పుట్టిన రోజు డబ్బులు వృధా చేయకుండా పేదలకు మజ్జిగ ను అందించేందుకు ముందుకు వచ్చిన చిన్నారి సౌమ్య ను.అభినందించారు. ఈ కార్యక్రమంలో సోసైటీ ప్రతినిధులు టి.లింగస్వామి, యలమద్ది లెనిన్, రాయపూడి నారాయణరావు, సయ్యద్ ఖాసిం, కడియాల నరేష్, ప్రెస్ క్లబ్ ప్రతినిధులు వడ్లమూడి వెంకటేశ్వర్లు, మల్లేబోయిన ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దామోదర్ దాస్ వీర సావర్కర్ జయంతి

**నారాయణపేట టౌన్, మే 28 మనసాక్షి :-**



దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ వారిని గడగడలాడించిన దామోదర్ దాస్ సావర్కర్ సాహసవీరుడు అని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగు రావు నామాజీ పేర్కొన్నారు.మంగళవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో విరసావర్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావర్కర్ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా పోరాటం సాగించారని దేశ స్వాతంత్ర్యం కోసం జైలు కు వెళ్లి కఠిన శిక్షలు అనుభవించి ఎందరో స్వాతంత్ర యోదుల్లో స్ఫూర్తిని తగిలించారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ ఎస్ జిల్లా కార్యవర్గ సభ్యుడు మేడం ప్రభాకర్ ,బిజెపి జిల్లా అధికార ప్రతినిధి రఘువీర్ యాదవ్ వి ఎచ్ పి నేతలు డాక్టర్ కేతన్ రఘునాథ్ , శివకుమార్ పేరసాని , మేల్ గిరి రావు బిజెపి పట్టణ అధ్యక్షులు మిర్చి వెంకటయ్య, ఇంజమూర్ జగదీష్ ఓబీసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు సదానంద చారి, తపస్ నాయకులు మాణిక్ ప్రభు, గోపాల్పేట్ శేఖర్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జూన్ 7 వరకు ప్రజావాణి రద్దు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.



**నారాయణపేటటౌన్, మే 28 మనసాక్షి :-**

జూన్ 2 వ తేదీన ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు, అలాగే జూన్ 4వ తారీఖున పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ కోసం అధికారులు, సిబ్బంది మహబూబ్ నగర్ లో స్ట్రాంగ్ రూమ్ వద్ద డ్యూటీ ఉన్నందున జూన్ 7 వ తేదీ వరకు ప్రజావాణీ కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ప్రకటనలో తెలిపారు. జిల్లా ప్రజలు ఎవరు కూడా సమస్యలపై జిల్లా కలెక్టర్ కార్యాలయానికి రావద్దని ఆయన సూచించారు. పై విషయాన్ని గమనించాలని, ప్రజలు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వచ్చి ఇబ్బందులు పడవద్దని కలెక్టర్ కోరారు. ఎన్నికల లెక్కింపు పూర్తయ్యాక ప్రజలు సమస్యలను జిల్లా కలెక్టర్ కార్యాలయానికి సమర్పించుకోవచ్చని ఆయన తెలిపారు.

# ఘనంగా ఎల్లమ్మ పట్నాలు, బోనాల మహోత్సవం

**వెల్గటూర్ మే 28,మన సాక్షి**



మండలంలోని గుల్లకోట గ్రామంలో కనుల విందుగా గౌడ సంఘం ఆధ్వర్యంలో ఎల్లమ్మ పట్నాల లో బాగంగా బోనాల ఉత్సవం ఘనంగా జరిగాయి, ఈ ఉత్సవంలో కుల పెద్దలు ,బందువులు అందరి సమక్షంలో పెద్ద ఎత్తున పాల్గొని బోనాల మహోత్సవాన్ని జరుపుకున్నారు,ఎల్లమ్మ తల్లి అమ్మవారిని పూజించే హిందువుల పండుగ.ఎల్లమ్మ తల్లి బోనాలు ఈ పండుగ సందర్భంగా ఎల్లమ్మ దేవికి ప్రత్యేక పూజలు చేసిన తర్వాత బోనం సమర్పిస్తారు

బోనం దేవికి సమర్పించే నైవేద్యం. మహిళలు వండిన అన్నంతో పాటు పాలు, పెరుగు, బెల్లం, మట్టి లేక రాగి కుండలలో తమ తల పై పెట్టుకుని, ,డప్పు వాయిద్యాల తో తోడ్కొని రాగా దేవి గుడికి వెళ్తారు. మహిళలు తీసుకెళ్ళే ఈ బోనాల కుండలను చిన్న వేప రెమ్మలతో, పసుపు, కుంకుమ లేక కడి (తెల్ల ముగ్గు) తో అలంకరించి, దానిపై ఒక దీపం ఉంచడం కద్దు. ఎల్లమ్మ దేవి ఆలయాన్ని దేదీప్యమానంగా అలంకరించారు.ఈ ఎల్లమ్మ తల్లి బోనాల మహోత్సవం గురించి గౌడ సంఘం అధ్యక్ష ,ఉపాధ్యక్షులు మాట్లాడుతు మా గౌడ సంఘం ఆధ్వర్యంలో అందరం కలిసి ఎల్లమ్మ తల్లి పట్నాల మహోత్సవం జరుపుకోవడం ఆనందంగా ఉందని,అ తల్లి దీవెనలు ఆశీర్వాదాలు అందరికీ ఉండాలని , మనసారా కోరుకుంటున్నమని తెలిపారు , ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు గొల్లపెల్లి సత్యం ,గౌరవ అధ్యక్షులు గొల్ల పెల్లి శంకరయ్య,ఉపాధ్యక్షులు బిసగొని అంజి, మాజి గౌడ సంఘం అధ్యక్షులు , భూసారపు రవి, బిసగొని సత్యం,తాజా మాజీ సర్పంచ్ పొన్నం స్వరూప తిరుపతి,ఎంపిటిసి సభ్యులు గొల్లపెల్లి శ్రీజ మల్లేశం,మాజి ఉప సర్పంచ్ బిసగొని శ్రీనివాస్,మరియు సంఘ నాయకులు పొన్నం నరేష్,అమర గొండ దివాకర్, పొన్నం కిరణ్ ,బట్టు రామ స్వామి,పాకల్ల అశోక్,పొన్నం వెంకటేశ్,గొల్లపెల్లి శ్రీనివాస్,మెరుగు రాజేశం, బుసారపు భూమయ్య ,గర్వంధ ఎల్లయ్య,గుండ గంగయ్య, పొన్నం లక్ష్మణ్ ,గోనె సురేష్,గోనె సంతోష్ , పరమేశ్, గౌడ సంఘం సభ్యులు, భక్తజనం పాల్గొన్నారు

# పగడ్బందీగా కౌంటింగ్ ప్రక్రియను పూర్తి చేయాలి. ఆర్డీవో మధుమోహన్.






**నారాయణపేట టౌన్, మే 28 మనసాక్షి :-**


పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను పగడ్బందీగా పూర్తి చేయాలని నారాయణపేట ఆర్డీవో మధుమోహన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో కౌటింగ్ సూపర్ వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్ లు, మైక్రో అబ్జర్వర్ల కు ఎన్నికల ఓట్ల లెక్కింపు పై మంగళవారం శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఆర్డీవో మాట్లాడుతూ... ఎన్నికల సంఘం నియమ నిబంధనలను పాటించి ఓట్ల లెక్కింపు చేపట్టాలన్నారు. జూన్ 4 న జరిగే ఓట్ల లెక్కింపు మొదటగా పోస్టల్ బ్యాలెట్ ల కౌంటింగ్ తో ప్రారంభమవుతుందని ఆయన తెలిపారు. ఓట్ల లెక్కింపు కంటే ముందు పోలింగ్ ఏజెంట్ల తో సంతకాలు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. మాక్ పోల్ రిపోర్ట్, పోలింగ్ ప్రారంభమైన సమయం, ముగిసిన సమయం చూసుకోవాలని చెప్పారు. అలాగే పోలింగ్ రోజున వినియోగించిన ఈ వి ఎం, కౌంటింగ్ చేసే సమయంలో ఉన్న ఈ వి ఎం ఒక్కటే అని పోలింగ్ ఏజెంట్ కు చూపించి మరి సంతకాలు తీసుకోవాలన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ లో ఎలాంటి చిన్న తప్పులకు ఆస్కారం ఇవ్వరాదని, నిర్లక్ష్యంగా వ్యవరి%శీ%చ వద్దని ఆర్డీవో సూచించారు. కాగా

ఈ శిక్షణలో కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్ సెక్షన్ 64, 65, 66, 67, 129, 136, ఫామ్ 13 ఏ , సీ డీ ల గురించి కౌంటింగ్ సూపర్ వైజర్లు, అసిస్టెంట్లు , మైక్రో అబ్జర్వర్ల కు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ శిక్షణలో జిల్లా అధికారి కృష్ణమాచారి, ఎన్నికల విభాగం అధికారి సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలి

## ఎం టి ఓ. ఆర్ ఎస్ఐ శివ శంకర్.

**నారాయణపేట టౌన్, మే 28 మనసాక్షి :-**



జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలోని ట్రైనింగ్ సెంటర్ ఎం టి ఓ. ఆర్ ఎస్ ఐ శివ శంకర్ ఆధ్వర్యంలో జిల్లాలోని పోలీస్ మోటార్ వాహన డ్రైవర్లకు మంగళవారం ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్.ఎస్.ఐ మాట్లాడుతూ... జిల్లా పోలీస్ స్టేషన్లలో పెట్రోల్ కార్ విధులు నిర్వర్తించే వాహన డ్రైవర్లు పెట్రోలింగ్ వాహనాన్ని నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఉండాలని రాత్రి పెట్రోలింగ్ చేసే సమయంలో తమకు కేటాయించిన పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్విరామంగా పెట్రోలింగ్ నిర్వహిస్తూ నేరస్తులపై నిఘా ఏర్పాటు చేయాలని, ముందస్తు నేరాలు జరగకుండా చూడాలని సైరన్ వేసుకుంటూ పెట్రోలింగ్ నిర్వహించాలని తెలిపారు. వాహనానికి ఏదైనా సమస్య వస్తే వెంటనే మా దృష్టికి తీసుకురావాలని సూచించారు. అలాగే ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, వాహనాల మెకానిజం పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఎమర్జెన్సీ సమయంలో పై అధికారులకు వాహనాన్ని అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని తెలిపారు. వాహనాన్ని నడిపించే సమయంలో ప్రతి ఒక్కరూ నీట్ టర్ణవుట్ యూనిఫామ్ కలిగి ఉండాలని, డ్రైవింగ్ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండి సైన్ బోర్డ్స్ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మత్తుపదార్థాలు సేవించి వాహనాన్ని నడపరాదని హెచ్చరించారు. పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఉన్న మోటార్ వాహనాల యొక్క మెకానిజంపై డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లోని పోలీసు మోటార్ వాహన డ్రైవర్లు, పోలీస్ కంట్రోల్ రూమ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధి కూలీ పనుల పై సోషల్ ఆడిట్

**నేలకొండపల్లి, మే 28 మన సాక్షి :**



జాతీయ గ్రామీణ ఉపాధి హమీ పథకం పనుల పై మంగళవారం సామాజిక తనీఖీ నిర్వహించారు. మండలం లోని కోనాయిగూడెం లో తొలుత గత ఏడాదిలో చేసిన పనులను క్షేత్ర స్థాయిలో జరిగిన పనులను పరిశీలించారు. పనుల కొలతలను స్వయంగా పరిశీలించారు. పనులు చేసిన కూలీల ఇంటింటా తిరిగి చేసిన పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. కూలీల మష్టర్లు ను తనీఖీ చేశారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయం లో జరిగిన గ్రామ సభలో సోషల్ ఆడిట్ డీపీఆర్ నరసింహా గ్రామంలో జరిగిన ఏడాది పనుల పై నివేదిక ను చదివి వినిపించారు. గ్రామంలో జరిగిన పనుల పట్ల అభ్యంతరాలు లేకపోవటంతో గ్రామ సభలో సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సభ లో నేలకొండపల్లి ఈజీఎస్ ఏపీవో ఆర్.సునీత మాట్లాడారు...ఉపాధి హమీ పథకం పనులను ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. పని అడిగిన ప్రతీ ఒక్క రికి పని కల్పిస్తామని పేర్కొన్నారు. నిబంధనలమేరకు పనులు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈసీ శేషగిరిరావు, వీ.ఎస్.ఏ. సురేష్, టెక్నికల్ అసిస్టెంట్ నాగేంద్ర, యాకయ్య, పంచాయతీ కార్యదర్శి బోళ్ల వీరబాబు, ఉపాధి హమీ పథకం క్షేత్ర సహాయకుడు తిగుళ్ల భాస్కర్, ఉపాధి మేట్ లు, కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# మేకలు తగిలి...దంపతులకు తీవ్ర గాయాలు.

**నేలకొండపల్లి, మే 28 మన సాక్షి :**

బైక్ పై వస్తున్న దంపతుల కు మేకలు తగిలి రోడ్డు పై పడ్డారు. దీంతో తీవ్ర గాయాలైయ్యాయి. బాధితుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. సూర్యాపేట జిల్లా, అనంతగిరి మండలం లోని పాలారాం గ్రామానికి చెందిన...దారావత్ రాము– సీతమ్మ దంపతులు మంగళవారం బైక్ పై ముదిగొండ మండలం లోని బాణాపురం ఓ శు భాకార్యంకు వెళ్తున్నారు. నేలకొండపల్లి మండలం లోని బోదులబండ వద్దకు రాగానే మేకల గుంపు ఒక్కసారిగా బైక్ ను పరుగెత్తి వచ్చి తగిలాయి. దీంతో ఇరువురు రోడ్డు పై పడ్డారు. తీవ్ర గాయాలైన భార్యభర్తలను స్థానికులు నేలకొండపల్లి ప్రభుత్వ హాస్పిటల్ లో ప్రధమ చికిత్స చేయించారు.

# కారు డీకొని ఇరువురు కు తీవ్ర గాయాలు

**నేలకొండపల్లి, మే 28 మన సాక్షి:**

కారు డీకొని ఇరువురు యువకులకు తీవ్ర గాయాలైయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని అమ్మగూడెం గ్రామానికి చెందిన కె.ఉదయ్, ఏ.వెంకటేష్ అనే ఇరువురు యువకులు బైక్ పై మంగళవారం కూసుమంచి వైపు వె ళ్తున్నారు. మోటాపురం శివారు లోకి వెళ్లిన తరువాత కారు వచ్చి డీకొట్టింది. దీంతో 108 ద్వారా నేలకొండపల్లి ప్రభుత్వ హస్పిటల్ లో ప్రధమ చికిత్స చేసి, మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు.

# తాగునీటి సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే

**నాగిరెడ్డిపేట్:-మే 28, మన సాక్షి:-**



మండల కేంద్రంలోని సాయి నగర్ కాలనీలో గత నాలుగు రోజుల నుండి నీటి సమస్యతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం,కాలనీ వాసులు రాస్తారోకో చేయడంతో స్థానిక నాయకులు ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు దృష్టికి తీసుకెళ్లగా ఎమ్మెల్యే వెంటనే స్పందించి సమస్య గురించి మండల అధికారులతో మాట్లాడగా మోటర్ సాంకేతిక లోపం రావడం వల్ల ఇబ్బంది వచ్చిందని అధికారులు తెలిపారు వెంటనే బోరు మోటర్ ను మరమ్మతులు చేయించి కాలనీ వాసులకు తాగునీటి సరఫరా చేయాలని కోరారు, దీంతో అధికారులు బోరు మోటర్ ను మరమ్మతులు చేయించి సాయి నగర్ కాలనీ వాసులకు త్రాగునీటి సరఫరా అందించడం జరిగిందని స్థానిక కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్ తెలిపారు.

# రామ కీర్తనలతో మార్మోగిన శివారు వెంకటాపూర్

**గజ్వేల్,మర్కుక్,28,మనసాక్షి**



సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం శివార్ వెంకటాపూర్ గ్రామంలో హనుమాన్ మాల ధారణ స్వాముల ఆధ్వర్యంలో హనుమాన్ దేవాలయాన్ని బంతిపూల తోరణాలతో అలంకరించి, హనుమాన్ దేవాలయంలో చందనం,పాలాభిషేకం, గణపతి పూజ,నవగ్రహాల పూజ,కలశారాధన,యజ్ఞం పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు.శివార్ వెంకటాపూర్ గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని హనుమాన్ స్వాములు కార్తీక్ శర్మ పంతులు,పురోహితులు వేద పండితుల మధ్య హోమం నిర్వహించారు.వేద పండితులు హోమం అనంతరం గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆశీర్వదించారు. తదనంతరం అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించి భక్తిని చాటుకున్నారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గ్రామ గురు స్వాములు మాట్లాడుతూ అష్ట ఐశ్వర్యాలతో గ్రామ,మండల ప్రజలు సుభిక్షంగా ఉండాలని హోమయజ్ఞం నిర్వహించామని అన్నారు. గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ హోమం కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు గ్రామ ప్రజలకు హనుమాన్ స్వాములు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి తుమ్మల లక్ష్మి నర్సమ్మ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల కనకయ్య,మాజీ సర్పంచ్ పుట్ట మంజుల నర్సింలు,పుట్ట బాల్ నర్సయ్య,బచ్చుల జహంగీర్,కిషన్ గౌడ్,పుట్ట కిష్టయ్య,బచ్చుల సతీష్,పుట్ట జహంగీర్,పుట్ట శ్రీధర్,పుట్ట కిష్టయ్య,దర్శనాల అనిల్, హనుమాన్ స్వాములు నాయకులు మహిళలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నాగూర్ కె లో నకిలీ విత్తనాలపై అప్రమత్తంగా ఉండాలి...!

**- ఏఈవో గీత ,**



**కంగ్టి, మే 28, మన సాక్షి :-**

నకిలీ విత్తనాలపై రైతులు అప్రమత్తంగా ఉండాలని ఏఈవో గీత అన్నారు. మంగళవారం సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల నాగూర్ కే గ్రామంలో విత్తన కొనుగోలు తీసుకోవాల్సిన జాగ్రత్తల రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లూజుగా ఉన్న విత్తన ప్యాకెట్ లోని విత్తనాలను కొనుగోలు చేయరాదని, విత్తన కొనుగోలు చేసిన తర్వాత తప్పనిసరిగా రసీదు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈరప్ప, గణపతి, మనోహర్, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# కమలాపురం లో హనుమాన్ శోభయాత్ర

**మంగపేట మే 28, మన సాక్షి ప్రతినిధి**





ములుగు జిల్లా మంగపేట మండలం కమలాపురం గ్రామంలోని శ్రీఅభయాంజనేయ దేవాలయం నుండి ప్రారంభమై అంబేద్కర్ సెంటర్, అటోస్టాండ్, సాయిబాబ ఆలయం మీదుగా శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవస్థానం వరకు భక్త హనుమాన్ శోభ యత్రను హనుమన్ సేవా సమితి సభ్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశ్వహిందూ పరిషత్ ఉమ్మడి భూపాలపల్లి, ములుగు జిల్లా అధ్యక్షుడు బెంబేరి దేవరావు, అభయాంజనేయ స్వామి ఆలయం అర్చకులు ఈశ్వరానంధ శర్మ, రామాలయం అర్చకులు వంశీ కుమారాచార్యులు లతో పాటు డాక్టర్ నికిల్, గ్రామ పెద్దలు, భజన బృందం సభ్యులు, అన్ని దేవాలయాల కమిటి అధ్యక్షులు, దుర్గాదేవి ఉత్సవ కమిటి సభ్యులు, కోలాట బృందం, యువజన సంఘాలు, హనుమాన్ భక్త బృందం, రైతులు, మహిళలు, యువకులు, వ్యాపారస్తులు స్వచ్ఛందంగా శోభయాత్రలో పాల్గొన్నారు.

# మాటూర్ లో నకిలీ విత్తనాలపై అవగాహన



**కొడంగల్ మే 28 మన సాక్షి.**

కొడంగల్ నియోజకవర్గం దౌల్తాబాద్ మండలం పరిధిలోగల మాటూరు గ్రామంలో రైతులకు నక్కిలి విత్తనాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా ఏఈఓ శ్రీపతి రెడ్డి మాట్లాడుతూ, రైతులు ఆదికృత డీలర్ల వద్దనే విత్తనాలను కొనుగోలు చేయాలని ఆయన అన్నారు. అదేవిధంగా . పంటలు చేతికి వచ్చేవరకు బిల్లులను రైతుల వద్దనే ఉంచుకోవాలని సరైన లేబులింగ్ లేకుండా విత్తనాల ను కొనుగోలు చేయొద్దని రైతులకు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి నర్సప్ప, నాగరాజు, రామప్ప, భారతమ్మ, లక్ష్మి, తదితరు రైతులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మస్న సత్యనారాయణ మృతి



**చింతపల్లి,మే 28,మనసాక్షి:**

చింతపల్లి మండల పరిధిలోని మాల్ వెంకటేశ్వర్ నగర్ గొడ కొండ్ల గ్రామానికి చెందిన అయ్యప్ప స్వామి భక్తుడు, వస్త్ర వ్యాపారవేత్త మస్నా సత్యనారాయణ గత కొంతకాలంగా అనారోగ్ అనారోగ్యానికి గురై మంగళవారం హైదరాబాదులో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం వస్త్ర సంఘం వ్యాపారులు కిరాణా సంఘం వ్యాపారులు బంధుమిత్రులు వివిధ పార్టీల నాయకులు వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. అదేవిధంగా అఖిల భారత అయ్యప్ప సేవ సమితి ఆధ్వర్యంలో పలువురు అయ్యప్ప స్వామి భక్తులు గురుస్వాములు మృతుడు గురుస్వామి మస్నా సత్యనారాయణ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తపరిచారు.

## తెలుగు జాతి ఆత్మగౌరవ ప్రతీక ఎన్టీఆర్

**- 101వ జయంతికి ఘన నివాళులు**

**మిర్యాలగూడ టౌన్, మే 28, మన సాక్షి:**



మిర్యాలగూడ పట్టణంలో బస్టాండ్ చౌరస్తా నందు తెలుగు వాణి ఆత్మగౌరవ ప్రతీక తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ నందమూరి తారక రామారావు 101వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం మాట్లాడుతూ సినీ వినీలాకాశంలో ధృవతార తెలుగు జాతి ఆత్మగౌరవ దిక్సూచి వెండితెర ఇలవేల్పు విశ్వవిఖ్యాత నటసార్వభౌమునిగా ప్రశంసలు అందుకొని తెలుగు జాతి ఆత్మగౌరవ కోసం ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం అనే నినాదంతో తెలుగుదేశం పార్టీ స్థాపించిన అనతికాలంలోనే అధికారం చేపట్టి తెలంగాణలో అప్పటివరకు ఉన్న పటేల్ పట్వారి వ్యవస్థను రద్దుచేసి దొరల పరిపాలనకు స్వస్తి చెప్పి దళిత బహుజన కులాలకు రాజకీయంలో అవకాశం కల్పించిన మహనీయుడు డాక్టర్ నందమూరి తారక రామారావుని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు జడ రాములు యాదవ్,పోగుల సైదులు గౌడ్ మైనార్టీ నాయకులు సయ్యద్ భాష మహమ్మద్ భాషా మాన్య నాయక్ వడ్డెబోయిన నాగేందర్ దైద రాజు ప్రభాకర్ కాశీరాం మచ్చ సైదులు ఇండ్ల గణేష్ గంధం శ్రీనివాస్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వీరసావర్కర్ జయంతి వేడుకలు

**నల్లగొండ ,మే 28 ,మన సాక్షి:**



అపర దేశ భక్తుడు, హిందూ రాష్ట్ర సిద్దాంత కర్త వినాయక దామోగోదర్ వీరసావర్కర్ ప్రతి భారతీయునికి ఆదర్శం కావాలని జనగణమన ఉత్సవ సమితి అద్యక్షులు నన్నూరి రాంరెడ్డి అన్నారు. జనగణమన ఉత్సవ సమితి ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలో వీర సావర్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవసమితి సభ్యులతో కలిసి పానగల్లు రోడ్డులోని సావర్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా జరిపిన పోరాటంలో భాగంగా రెండు సార్లు జీవిత ఖైదు అనుభవించిన వ్యక్తి వీరసావర్కర్ అని గుర్తు చేశారు.ఎంతోమంది స్వాతంత్ర్య వీరులకు మార్గదర్శకునిగా నిలిచిన వీర సావర్కర్ నేటి తరాలకు ఆదర్శనీయుడని అన్నారు. స్వాతంత్ర్యమే ఊపిరిగా బతికిన వీరసావర్కర్ ఆదర్శాలు ప్రజలిందరికీ తెలిసేలా ఆయన జయంతిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని జనగణమన ఉత్సవసమితి సభ్యులు పోలా జనార్దన్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఉత్సవసమితి సభ్యులు ప్రదీప్,గుంటి రామక్రిష్ణ, మాజీ కౌన్సిలర్లు కౌకూరి వీరాచారి, అంబర్ల సత్యనారాయణ,మానుక వెంకట్ రెడ్డి,సామాజిక కార్యకర్త శ్రీకాంత్, గుంటిరమేష్, కొండా నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలి.

**భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ సన్ ప్రీత్ సింగ్**

**జగిత్యాల జిల్లా ప్రతినిధి, మే28,(మన సాక్షి)**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టు లో పెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించే మహెూత్సవలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. జయంతి సందర్భంగా ఆలయానికి పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉందని, ఏలాంటి నేరాలకు తావులేకుండా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఆలయ పరిసరాల్లో, మాలవిరమణ, క్యూలైన్లలో, వాహనాల రాకపోకలు మొదలైన ప్రదేశాల్లో ఏర్పాటు చేయవలసిన భద్రత ఏర్పాట్ల గురించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఎస్పీ వెంట డిఎస్పి రఘు చందర్, మల్యాల సి.ఐ రవి, ఎస్.ఐ రహీం ఉన్నారు.

## అనారోగ్యం భరించలేక వ్యక్తి ఆత్మహత్య



**లక్షెట్టిపేట్ మే 28 (మన సాక్షి)బీ**

లక్షెట్టిపేట్ మండలం దౌడేపల్లి గ్రామానికి చెందిన పోన్నం అంజన్న(29) అనే వ్యక్తి ఇంట్లో దూలానికి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుని మంగళవారం రోజున చనిపోయాడు. మృతుడు కూలి పని చేసుకునేవారు గత సంవత్సర కాలంగా కడుపునొప్పి, సైనస్ వ్యాధితో తీవ్రంగా బాధపడుతుండేవాడని. కుటుంబసభ్యులు హాస్పటల్లో చూపించి మందులు వాడిన వ్యాధి నయంకాకపోగా రోజురోజుకు ఆరోగ్యం క్షీణించడంతో మనస్తాపం చెంది ఇంట్లో ఎవరులేని సమయంలో ఆత్మహత్య చేసుకుని మంగళవారం రోజున చనిపోయాడు. మృతుని తండ్రి పొన్నం చిన్నయ్య పిర్యాదు మేరకు ఎస్సై-2 రామయ్య కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయడం జరుగుతుందని లక్షెట్టిపేట్ ఎస్సై చంద్రకుమార్ తెలిపారు.

# పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

**- వ్యకస జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్న వెంకులు**

**మిర్యాలగూడ టౌన్, మే 28, మన సాక్షి:**



ఉపాధిలో పనిచేస్తున్న కూలీలకు రావలసిన పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బొజ్జ చిన్న వెంకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రోజున పెండింగ్ వేతనాలు చెల్లించాలని మిర్యాలగూడ ఎంపీడీవోకు సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనిచేస్తున్న కూలీలకు గతంలో వారం వారం డబ్బులు వచ్చేవని ఇప్పుడు నెలల తరబడి రాకపోవడం మూలంగా వ్యవసాయ కార్మికులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్ని ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు.కేంద్ర ప్రభుత్వం కేంద్ర బడ్జెట్లో క్రమేపీ నిధులు తగ్గించడం మూలంగా పెద్ద ఎత్తున పెండింగ్ వేతనాలు పేరుకుపోయాయని వెంటనే డబ్బులు విడుదల చేసి కూలీలని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పనిచేసే చోట సౌకర్యాలు కల్పించడం లేదని నీడ నీరు మెడికల్ కిట్టు లాంటి వసతులు కల్పించాల్సిన అవసరం ఉందని దాని అమలు కోసం1894 జీవో ప్రభుత్వము రిలీజ్ చేసింది సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత గ్రామ పంచాయతీలకు అప్పగించడం జరిగిన ఎక్కడ కూడా సరిగ్గా అమలు కావడం లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్లో ఉపాధి హామీకి నిధులు కేటాయించి కూలీలను ఆర్థిక ఇబ్బందుల నుండి ఆదుకోవాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా దిన కూలి 600 రూపాయలు ఇచ్చి ప్రతి కుటుంబానికి రెండు వందల రోజులు పనులు కల్పించాల్సిన అవసరం ఉందని చట్టం వచ్చిన నాటి నుండి చట్టాల అమలు కోసం తీవ్రమైన కృషి చేస్తూ అటు ప్రభుత్వానికి ఇటు వ్యవసాయ కార్మికులకు సేవలు అందిస్తున్న ఉపాధి హామీ సిబ్బందిని పర్మినెంట్ చేసి వారి వేతనాలు పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని కోరారు. ఉపాధి కార్మికుల సమస్యలపై జూన్ 7న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని ధర్నాన్ని జయప్రదం చేయాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పిల్లుట్ల సైదులు, జిల్లా సహాయ కార్యదర్శి గండమల్ల రాములు,జిల్లా ఉపాధ్యక్షులు బొడ్డు బాల సైదులు,సుకన్య,హనుమంతు, అలివేలు,ఇంద్రపల్లి మారయ్య, పూలమ్మ దితరులు పాల్గొన్నారు

# గ్రామపంచాయతీ ట్రాక్టర్ ను ఢీకొట్టిన ఇసుక లారీ

**స్పాట్లో చనిపోయిన జీపీ కార్మికుడు సారయ్య**

**మరో ముగ్గురు కార్మికులకు తప్పిన ముప్పు**

**ములుగు మే 28, మన సాక్షి ప్రతినిధి**

గ్రామపంచాయతీ కార్మికులు చెత్త సేకరిస్తుండగా ట్రాక్టర్ ను వెనుక నుంచి ఇసుక లారీ ఢీకొట్టడంతో కార్మికుడు స్పాట్ లోనే మృతిచెందాడు. ఈ సంఘటన ములుగు జిల్లా కేంద్రంలోని డీఎల్ఆర్ ఫంక్షన్ హాల్ ఎదురుగా మంగళవారం సాయంత్రం జరిగింది. స్థానికులు, జీపీ కార్మికులు తెలిపిన వివరాల ప్రకారం. ములుగు లోని ఎస్సీ కాలనీకి చెందిన బల్లూరి సారయ్య (52) గతంలో హమాలీ కార్మికునిగా పట్టణ వాసులకు సుపరిచితుడు. గ్రామపంచాయతీలో పారిశుధ్య కార్మికుడిగా కొన్నేళ్ల క్రితం నుంచి పనిచేస్తున్న సారయ్య మంగళవారం సాయంత్రం చెత్త సేకరించేందుకు ట్రాక్టర్ ను డ్రైవ్ చేస్తూ మరో ముగ్గురు కార్మికులు పైడి, రాజేందర్, వెంకన్నలతో కలిసి డీఎల్ఆర్ ఫంక్షన్ హాల్ ఎదురుగా జాతీయ రహదారిపై చెత్త సేకరణ చేస్తున్నారు. ఎన్ హెచ్ పై నాటిన మొక్కల మధ్య పెరిగిన గడ్డిని తొలగించగా దానిని సేకరిస్తుంగా సారయ్య ట్రాక్టర్ ట్రాలీలో ఉండి నేర్పుతున్నాడు. అయితే ములుగు నుంచి మంగపేట ఏటూరునాగారం వైపు వెళ్తున్న ఇసుక లారీ వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ ట్రాలీలో ఉన్న సారయ్య ఎగిరిపడటంతో తలకు తీవ్ర గాయాలై స్పాట్ లోనే చనిపోయాడు. తోటి కార్మికులు చెత్త సేకరిస్తుండగా తాము సైతం ప్రమాదం నుంచి తృటిలో



తప్పించుకున్నామని తెలిపారు. కాగా, జీపీ అధికారులు, సిబ్బంది పోలీసులకు సమాచారం ఇవ్వగా ప్రమాదానికి కారణమైన లారీని పోలీస్ స్టేషన్ కు తరలించి డ్రైవర్ ను అదుపులోకి తీసుకున్నారు. కాగా, మృతుడు సారయ్యకు ఇద్దరు కూతుళ్లు, కుమారుడు ఉండ గా అందరికీ వివాహాలయ్యాయి. భార్య సరోజన ఫిర్యాదు మేరకు ఎస్సై వెంకటేశ్వర్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి జీపీ కార్యదర్శి రఘు, కార్మికులు, మాజీ పాలకవర్గం సభ్యులు నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్మికుని మృతికి కారకులపై చర్యలు తీసుకోవాలని కార్మికులు డిమాండ్ చేశారు.

# తూకం వేసిన ధాన్యం వెంటనే తరలించాలి

**ఎమ్మెల్యే సునితా రెడ్డి**

**కొల్చారం, మే 28,మన సాక్షి**



రైతులకు ఇబ్బందులు కాకుండా తూకం వేసిన వరి ధాన్యమును వెంట వెంటనే తరలించాలని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి అధికారులకు సూచించారు. మెదక్ జిల్లా కొల్చారం మండలం తుక్కాపూర్, పైతర, కోనాపూర్ గ్రామాల్లో ఇటీవల కురిసిన అకాల వర్షాలకు తడిసి మొలకలు వచ్చిన, రంగు మారిన ధాన్యాన్ని మంగళవారం ఎమ్మెల్యే పరిశీలించారు. రైతులు ఎవరు అధైర్యపడవద్దని, రైతుల పక్షాన పోరాడేందుకు తాను ఎల్లవేళలా సిద్ధంగా ఉంటానన్నారు. ఇండ్లు కూలిన బాధితులకు బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు రవితేజ రెడ్డి నిత్యవసర సరుకులను ఆమె అందజేశారు. రైతులు ఫోన్ చేసినా అధికారులు ఎవరూ పట్టించుకోవడంలేదని బిఆర్ఎస్ యువత అధ్యక్షుడు కోనాపూర్ సంతోష్ రావు ఎమ్మెల్యే సునీత రెడ్డి దృష్టికి తెచ్చారు. ఆమె వెంట జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, జెడ్పిటిసి ముత్యం గారి మేఘమాల సంతోష్ కుమార్, ఎంపీపీ కొరబోయిన మంజుల కాశీనాథ్, మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు గౌరి శంకర్, యువత అధ్యక్షులు కోనాపూర్ సంతోష్ రావు, యువ నాయకులు రవితేజ రెడ్డి, పైతర ఎంపిటిసి ఎల్లయ్య, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ అరిగే రమేష్ కుమార్, మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ దొడ్లే ఆంజనేయులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ తుక్కాపూర్ ఆరె రవీందర్, సి డి సి మాజీ చైర్మన్ నరేందర్ రెడ్డి,తాజా మాజీ సర్పంచ్లు సంతోష ఎల్లేశం, రమేష్, మాజీ సర్పంచ్ భాను ప్రకాష్ రెడ్డి, మురళి గౌడ్, బిఆర్ఎస్ నాయకులు సోమ నర్సింలు, చిట్యాల యాదయ్య, పోతంశెట్టిపల్లి ఎంపిటిసి భాగ్యలక్ష్మి సిద్ధిరాములు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే



**కొల్చారం, మే 28, మన సాక్షి**

ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకొని ఎల్లవేళలా నేను కానీ, మా బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు గాని అందుబాటులో ఉంటారని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి అన్నారు. మెదక్ జిల్లా కొల్చారం మండలం రంగంపేట్, తుక్కాపూర్, పైతర గ్రామాల్లో ఇటీవల గాలివాన బీభత్సవానికి ఇంటి పైకప్పులు లేచిపోయిన కుటుంబాలకు మంగళవారం ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇండ్ల రేకులు ఎగిరిపోయిన బాధిత కుటుంబాలకు బియ్యం నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన యాబన్నగారి రవితేజ రెడ్డి, తుంకులపల్లి సంతోష్ రావును ఎమ్మెల్యే అభినందించారు. ఇకముందు కూడా ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తారని తెలిపారు. ఆమె వెంట జెడ్పిటిసి మేఘమాల సంతోష్ కుమార్, ఎంపీపీ కొరబోయిన మంజుల కాశీనాథ్, మండల బిఆర్ఎస్, యువత అధ్యక్షులు కోనాపూర్ సంతోష్ రావు, యువ నాయకులు రవితేజ రెడ్డి, మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ దొడ్లే ఆంజనేయులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఆరె రవీందర్, పైతర ఎంపిటిసి ఎల్లయ్య, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ అరిగే రమేష్ కుమార్, సొసైటీ వైస్ చైర్మన్ మోత్కు మల్లేశం, సి డి సి మాజీ చైర్మన్ నరేందర్ రెడ్డి,తాజా మాజీ సర్పంచ్ సంతోష ఎల్లేశం, మాజీ సర్పంచ్ భాను ప్రకాష్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు సోమ నర్సింలు, చిట్యాల యాదయ్య, పోతంశెట్టిపల్లి ఎంపిటిసి భాగ్యలక్ష్మి సిద్ధిరాములు, పైతర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు లింగంపల్లి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



## దుబ్బాకలో “ అంజన్నకు ” మహా యజ్ఞం...

**దుబ్బాక, మే 27, మనసాక్షి**

దుబ్బాక పట్టణంలో ఉన్న హనుమాన్ మాల వేసుకున్న మాలదారులు, అంతేకాకుండా హనుమాన్ దేవాలయం వద్ద దుబ్బాక మున్సిపల్ చైర్ పర్సన్ ధన్య వనిత భూమిరెడ్డి తో పాటు హెూమ కార్యక్రమాలు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు దుబ్బాక పట్టణంలోని శ్రీరామ జయరామ అంటూ హనుమాన్ శోభయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ మాలాధారణ భక్తులు తో పాటు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

**మిర్యాలగూడ టౌన్, మే 28, మన సాక్షి:**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు విశ్వ విఖ్యాతా నట సర్వ బౌమ నందమూరి తారక రామారావు 101వ జయంతి పట్టణ పార్టీ కన్వీనర్ వడ్డెబోయిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ప్రజా హిత పథకాలు ఎన్టీఆర్ తోనే ఏ పార్టీలైన అవతరించాయని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ఉపాధ్యక్షులు నసీరోద్దీన్ బాబా, పార్లమెంట్ ఉపాధ్యక్షులు మాన్య నాయక్,మండల పార్టీ కన్వీనర్ చిలకల వెంకన్న,రాష్ట్ర దళిత విభాగం ప్రతినిధి నూక పంగు కాశయ్య,రాష్ట్ర టీఎన్ఎస్ఎఫ్ ఉపాధ్యక్షులు మచ్చా సైదులు,రాష్ట్ర టిఎన్ టియుసి ప్రచార కార్యదర్శి ఉప్పులపాటి గోపాల కృష్ణ, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి గంధం శ్రీనివాస్,రాష్ట్ర వాణిజ్య సెల్ ఉపాధ్యక్షులు ఏచూరి అనంత రాములు,పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు చవల వెంకటేశ్వర్లు, పార్లమెంట్ సోషల్ మీడియా అధ్యక్షులు రావిరాల నాగేందర్,
రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు బొంగరాల మట్టయ్య,మండల నాయకులు పోట్ల శంకర్రావు,గర్దాస్ ప్రభాకర్,దాసోజు కాంత చారీ,టిఎన్ టియుసి నాయకులు పానుగోటి వెంకటేశ్వరరావు, కనకయ్య, చెన్నయ్య,బొల్లెద్దు నవీన్,అనుముల సైదులు,పోలేపల్లి గోపయ్య, అభిమానులు పాల్గొన్నారు



**రోగులకు అల్పాహారం పండ్లు పంపిణీ:**
మిర్యాలగూడ పట్టణంలోని గవర్నమెంట్ హాస్పటల్ లో రోగులకు నందమూరి తారకరామారావు జయంతి సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కమ్మ సంఘం ద్వారా అల్పాహారం,పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సురేష్, రామ వరచరం, సిడి రవి కుమార్, కోనల కృష్ణ, ప్రసాద్, వెంకటేశ్వర్లు, నర్రా ముఖేష్ కుమార్, వెంకటరత్నం, శంకర్, గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కొర్లకొండ చెరువు భూమిపై అక్రమార్కుల కన్ను

**మూడు ఎకరాలకు పైగా ఆక్రమణ**

**చెరువులో మట్టితో పొలాలుగా ఏర్పాటు**

**చెరువు భూమి ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం**

**పాలవరం చెరువును పరిశీలించిన ఇరిగేషన్ డిఈఈ**

**అనంతగిరి,మే 28,మన సాక్షి:**

సూర్యాపేట జిల్లా అనంతగిరి మండల పరిధిలోని పాలవరం గ్రామ శివారులో గల ఊర చెరువుపై కొంతమంది అక్రమార్కుల కన్ను పడింది.సుమారు మూడు ఎకరాలకు పైగా కొర్లకుండచెరువును కబ్జా చేసి చెరువు మట్టితో పొలాలుగా ఏర్పాటు చేసుకొని సొమ్ము చేసుకుంటున్నారు.ఇదే విషయం ఆ నోట,ఈ నోట పడి కలెక్టర్ దృష్టికి వెళ్లడంతో అధికారుల యంత్రాంగాన్ని కలెక్టర్ ఆదేశించడంతో కదిలిన సంబంధిత ఇరిగేషన్ డిఈఈ,ఎఈలు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ చెరువు భూమిని ఆక్రమించి పొలాలుగా ఏర్పాటు చేసుకుంటున్న కొంతమందిని పిలిచి హెచ్చరించామని తెలిపారు.ఇలాంటి ఆక్రమణ చర్యలకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఈ సందర్భంగా వారిని హెచ్చరించారు.పొలాలు ఏర్పాటు



చేసుకున్న చెరువు మట్టిని రెండు రోజుల్లోపు తిరిగి చెరువు కట్టకు పోయాలని ఆదేశించామని తెలిపారు.మరోసారి చెరువు భూమి అక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పాలవరం చెరువుకు రెవిన్యూ సర్వేయర్ పూర్తిస్థాయిలో హద్దులు ఏర్పాటు చేస్తే చెరువును సంరక్షించుకుంటామని ఇరిగేషన్ అధికారులు తెలిపారు.

# డిజిల్ చోరీ నిందితుల అరెస్టు

**గజ్వేల్,28,మనసాక్షి**

రాత్రి సమయంలో పెట్రోల్ బంక్ లలో ఆగివున్నా లారిలో నుండి మరియు రోడ్ ప్రక్కనా ఆగి వున్నా లారిలలో నుండి డిజిల్ ట్యాంక్ తాళం పగుల గొట్టి డిజిల్ ట్యాంక్ నుండి డిజిల్ దొంగతనాలకు పాల్పడుతున్న నిందితులను అరెస్టు చేసిన కుకునూర్ పల్లి పోలీసులు.నిందితుని వివరాలు హనీఫ్ ఖాన్ డ్రైవర్ ఖుజ్నేర్ గ్రామం రాజ్‌గఢ్ మండల్ జిల్లా మధ్యప్రదేశ్ రాష్ట్రము,రోషన్ జాతవ్ ఖుజ్నేర్ గ్రామం రాజ్‌గఢ్ మండల్ జిల్లా మధ్యప్రదేశ్ రాష్ట్రము,ముఖేష్ వర్మ ఖుజ్నేర్ గ్రామం రాజ్‌గఢ్ మండల్ జిల్లా మధ్యప్రదేశ్ రాష్ట్రము బీరం సింఘ్ వర్మ డ్రైవర్ డొల్తరియ గ్రామం బయోరా మండలం రాజ్‌గఢ్ జిల్లా మధ్యప్రదేశ్ రాష్ట్రము,
ఎండి.అన్వర్ మొయిన్ మొహల్ల శంషాబాద్ , రంగారెడ్డి జిల్లా గజ్వేల్ ఎసిపి కె.పురుషోత్తం రెడ్డి,కేసు వివరాలు తెలియపరుస్తూ
తేదీ జనవరి 15వ తేదీ నాడు తెల్లవారుతుండగా అందజ 3గంటల సమయం లో ఫిర్యాది ఆది గోపి రావిపాడు గ్రామం,ఈంజమూరు మండలం,నెల్లూరు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం తన లారిని చేరియాల్ ఎక్స్ రోడ్ వద్ద పక్క ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ వద్ద ఆపుకొని నిద్రిస్తుండగా లారి డిజిల్ ట్యాంక్ తాళం పగులగొట్టి అందులో నుండి 300 లీటర్ల డిజిల్ ను గుర్తుతెలియని దొంగలు దొంగిలించుకొని పోయినారు అని ఫిర్యాదిదారుడు దరఖాస్తు ఇవ్వగా కుకునూర్ పల్లి ఎస్ఐ శ్రీనివాస్ కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు.జరుగుతున్న డిజిల్ దొంగతనాల కేసులను ఎలాగైనా ఛేదించాలని పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం అడిషనల్ డీసీపీ యస్. మల్లారెడ్డి



పర్యవేక్షణలో గజ్వేల్ ఎసిపి పురుషోత్తం రెడ్డి ఆధ్వర్యంలో తొగుట ఇన్స్పెక్టర్ లతీఫ్,కుకునూర్ పల్లి ఎస్సై శ్రీనివాస్,సిబ్బందితో కలిసి ప్రత్యేక టీంను ఏర్పాటు చేయడం జరిగింది.కేసు పరిశోధనలో భాగంగా నిందితుడిని సీసీ కెమెరాల ద్వారా గుర్తించడం జరిగింది. మే28వ తేది మంగళవారం రోజు ఉదయం 4 గంటల సమయంలో రాజీవ్ రహదారి పై చేరియాల్ ఎక్స్ రోడ్ వద్ద కుకునూర్ పల్లి పోలీస్ వారు వాహనాలు తనిఖీ చేస్తూ మా వాహనాలు ఆపి తనిఖీ చేయగా మా వాహనాలలో డీజిల్ క్యానన్ లు వాటిపై నల్లని కవర్ కప్పబడి అనుమానాస్పదం గా కనపడగా వెంటనే పోలీసు వారికీ అనుమానం వచ్చి వారిని పట్టుకొని విచారించగా.విరు ఒక్క మీరు ఒక ముఠాగా ఏర్పడి రాత్రి సమయంలో పెట్రోల్ బంక్ లలో ఆగి వున్నా లారి లో నుండి మరియు రోడ్ ప్రక్కనా ఆగి వున్నా లారి లో నుండి డిజిల్ ట్యాంక్ తాళం పగుల గొట్టి డిజిల్ ట్యాంక్ నుండి డిజిల్ దొంగతనాలకు పాల్పడినట్లు తెలిపినారు. నిందితులు వేరువేరు చోట్ల చేసినటువంటి 4 కేసులు చేదించడం జరిగింది.కుకునూరు పల్లి, పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు కేసులు,జగదేవపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక కేసు,తూప్రాన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక కేసు, అదేవిధంగా గతంలో చోటుప్పాల్ పోలీస్ స్టేషన్ లో రెండు కేసులు ఇబ్రహీం పట్నం పోలీస్ స్టేషన్ ఒక కేసు లలో పై నిందితులు వున్నారు. పై దొంగతనాలు చేసినట్లు నిందితులు ఒప్పుకున్నందున కుకునూరుపల్లి ఎస్సై శ్రీనివాస్ పై నిందితులను అరెస్టు చేసి జ్యుడిషియల్ రిమాండ్ కు పంపించడం జరుగుతుంది.ఏ1 అన్వర్ పరారిలో వున్నాడు.అతనిని కూడా పట్టుకుంటాం అని తెలిపినారు.పై నిందితులను పట్టుకోవడంలో కీలక పాత్ర వహించిన తొగుట ఇన్స్పెక్టర్ లతీఫ్,కుకునూర్ పల్లి ఎస్ఐ శ్రీనివాస్,క్రైమ్ పార్టీ సిబ్బంది ఎస్.రమేశ్,బి.రాజు లను ఏసిపి అభినందించి,త్వరలో సిపి చేతుల మీదుగా రివార్డు అందజేస్తామని గజ్వేల్ ఎసిపి పురుషోత్తం రెడ్డి తెలిపారు.

## ఘనంగా గంగమ్మ జాతర పండుగలు

**- గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు**

**రామసముద్రం,మే 28,మన సాక్షి:**

రామసముద్రం మండలం, చెంబకూరు కేంద్రంలోని మాలపాళ్యంలో మరియు కమ్మవారిపల్లి పంచాయతీలోని ఎర్ర గులాబి బోయనపల్లి గ్రామాలలో బుధవారం గంగమ్మ జాతరను గ్రామ ప్రజలు, కార్య నిర్వాహకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామాలలోని వీధులను విద్యుత్ అలంకరణతో ప్రత్యేకంగా ముస్తాబు చేశారు.గ్రామ దేవతలకు ఆలయ అర్చకులు ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. మహిళలు భక్తిశ్రద్ధలతో, డప్పు వాయిద్యాల నడుమ బాణ సంచాలతో గ్రామ దేవతలకు దీపాలు మోసి తమ మొక్కులను తీర్చుకున్నారు.ఈ గంగ జాతరను మాలపాళ్యంలో ప్రతి ఏట నిర్వహించడం, ఎర్ర బోయినపల్లి గ్రామంలోప్రతి 3 సంవత్సరాలకు ఒకసారి నిర్వహించడం ఆనవాయితీ.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కార్యనిర్వాహకులు పాల్గొన్నారు.



## పోలీసు భద్రత పథకం చెక్కు అందజేత

**జగిత్యాల జిల్లా ప్రతినిధి, మే28,(మన సాక్షి)**



కోరుట్ల పోలీస్ స్టేషన్ లో పనిచేస్తూ గుండె పోటు తో మృతి చెందిన ఏఎస్ ఐ లోకిని రాజేందర్ కుటుంబానికి అదనపు ఎస్పీ వినోద్ కుమార్ మంగళవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ భద్రత పథకం కింద మంజూరు కాబడిన రూ.8,00,000 చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. రాజేందర్ కుటుంబానికి పోలీస్ శాఖ తరుపున పూర్తి సహకారం అందిస్తూ వారి కుటుంబానికి భరోసా కల్పిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో బి సెక్షన్ సూపరిండెంట్ నయీం, జూనియర్ అసిస్టెంట్ సత్తయ్య పాల్గొన్నారు

## మామిడి రంగమ్మకు నివాళులు అర్పించిన మేప

**అర్వపల్లి,మే 28,మన సాక్షి:**



ముదిరాజ్ మహాసభ సీనియర్ నాయకుడు మామిడి వీరయ్య ముదిరాజ్ సతీమణి మామిడి రంగమ్మ కు ,మండల ,( మేప) ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషన్ యూనియన్ మండల అధ్యక్షుడు సాయిని మనోహర్ ముదిరాజ్ ఘన నివాళులర్పించారు.మంగళవారం మండల కేంద్రంలోని లక్ష్మీనరసింహస్వామి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన మామిడి రంగమ్మ దశ దిన కర్మకు ముఖ్యఅతిథిగా హాజరై నివాళులర్పించారు.ఈ సందర్భంగా మామిడి రంగమ్మ సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో మేప సంఘం, సభ్యులతో పాటు ముదిరాజ్ మహాసభ నాయకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఈద కోటి ప్రసాద్ ముదిరాజ్, సాయిని మాధవ్ ముదిరాజ్, శ్రీరాముల సాయి, మేడి సంపత్, సాయిని రాము, లక్ష్మణ్, శ్రీకాంత్, శేఖర్, మామిడి వీరేశం, కో మారు మహేష్, కనుకుగణేష్, కట్ల రాకేష్, సాయిని గణేష్, సాయిని శేషు ముదిరాజ్, మామిడి ప్రదీప్, మామిడి పుల్లయ్య ఆటో, బైరు నరేష్, చంద్రయ్య, ఆకిటి వినయ్ ముదిరాజ్, సాయినీ చంద్రశేఖర్ ముదిరాజ్, పాల్గొన్నారు

## ఘనంగా తారక రామారావు జయంతి వేడుకలు



**రామసముద్రం,మే 28,మన సాక్షి:**

తెలుగుదేశం పార్టీ మాజీ వ్యవస్థపుకులు మాజీ ముఖ్య మంత్రి నందమూరి తారక రామారావు జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా మండల టిడిపి పార్టీ అధ్యక్షులు విజయ్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగాయి. ఎన్ టి ఆర్ జయంతి వేడుకల్లో భాగంగా ముందుగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలకు, ప్రజలకు, అభిమానులకు పంచారు. ఈ సందర్బంగా టిడిపి పార్టీ అధ్యక్షులు విజయ్ గౌడ్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఏన్నో సంక్షేమ పథకాలు కల్పించిన ఘనత ఆమహనీయుకునికే దక్కుతుందన్నారు. మహిళకు బూహక్కు. రెండు రూపాయలకే కిలో బియ్యం అందించిన ఘనత ఎన్ టి ఆర్ దక్కుతుందని కొనియాడారు. ఈకార్యక్రమంలో విజయ్ గౌడ్, మాజీ క్లస్టర్ ఆర్ వి శ్రీనివాస్ గౌడ్, మండల టిడిపి యువత అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి,ఆన్సర్ బాషా,జి. శివకుమార్ రెడ్డి,మాజీ సర్పంచ్ రెడ్డిశేఖర్, మట్లవారిపల్లె వేణు, ఎల్ శివ, కృష్ణమోహన్, చాంద్ బాషా,టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏనుగుల రాకేష్ రెడ్డి విజయం ఖాయం

**- ఎంపిటిసి నంద్యాల శ్రీరాం రెడ్డి**



**వేములపల్లి,మే 28,మన సాక్షి:**

నల్లగొండ,వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి గెలుపు ఖాయమైందని ఎంపీటీసీ నంద్యాల శ్రీరాం రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం తన నివాసంలో మాట్లాడారు.మాజీ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలో మరెక్కడ లేవన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమం కోసం కృషి చేశారని కొనియాడారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకున్న ఘనత ఆయనకే దక్కిందన్నారు.బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్రానికి శ్రీరామరక్ష అని అన్నారు.రాకేష్ రెడ్డి గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన బిఆర్ఎస్ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

## రైతులకు సూచిక బోర్డు ఏర్పాటు చేయకపోతే చర్యలు తప్పవు

**చింతపల్లి,మే 28,మన సాక్షి:**



ఖరీఫ్ సీజన్ ప్రారంభం కానున్న దృశ ఫర్టిలైజర్ విత్తన షాప్ డీలర్లు తమ షాపుల ముందు పత్తి విత్తన కొనుగోలు విషయాలపై ఎమ్మార్పీ రేట్లుకు సంబంధించిన పట్టిక విషయ సూచిక బోర్డులను ఏర్పాటు చేయని యెడల ఆ డీలర్లపై పై తగిన చర్యలు తప్పవని మండల వ్యవసాయ శాఖ అధికారి ని శ్రావణ్ కుమారి పేర్కొన్నారు. మంగళవారం చింతపల్లి మండల పరిధిలోని మాల్ వెంకటేశ్వర నగర్ గ్రామంలో శ్రీ సాయినాద్ శ్రీ లక్ష్మీనరసింహ ఫర్టిలైజర్ షాపులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు అన్ని ఫర్టిలైజర్ షాపుల ముందు పత్తి ప్యాకెట్ ఎమ్మార్పీ ధర 864 రూపాయలు తెలియజేసే ఫ్లెక్సీ బ్యానర్ను ఏర్పాటు చేయాల్సిందిగా హెచ్చరికలు జారీ చేశారు. ప్రభుత్వ గుర్తింపు లేని పత్తి విత్తనాలు విక్రయించరాదని సూచనలు అందజేశారు. పత్తి విత్తనాలు కొనుగోలు చేసిన రైతుకు వెంటనే రసీదులో అందించాలని పేర్కొన్నారు. రైతులు లైసెన్స్ కలిగి ఉన్న డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని ఆమె రైతులకు సూచించారు. లేబుల్ లేని విత్తనాలు ఎవరైనా మార్కెట్లో అపరిచితులు విక్రయించినట్లయితే తమకు వెంటనే సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు, ఫర్టిలైజర్ షాప్ యజమానులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నృత్య కళాకారులకు బహుమతుల ప్రదానం

**నకిరేకల్,మే 28,మన సాక్షి:**



శ్రీ వశిష్ట నృత్య కళాభారతి ఆధ్వర్యంలో వేసవికాలంలో కూచిపూడి సాంప్రదాయ నృత్య ప్రత్యేక క్యాంపు నిర్వహించడం జరిగింది. నాట్యాచార్యులు కే. దశరథ ఆధ్వర్యంలో కూచిపూడి సాంప్రదాయ నృత్యాలు చిన్నారులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరిగింది.సమ్మర్ స్పెషల్ క్యాంపు ముగింపు సందర్భంగా చిన్నారులకు తిప్పర్తి ఎస్ఐ రాజు, డాక్టర్ రాములు సర్టిఫికెట్లు మేమంటోళ్లు అందజేశారు.ఈ సందర్భంగా ఎస్సై రాజు మాట్లాడుతూ సాంప్రదాయాన్ని నృత్యల పట్ల కూచిపూడి పట్ల చిన్నారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు కార్యక్రమంలో కే భవ్య శ్రీ, అకిరా, శృతిక, అనుదీపిక, కృతి శ్రీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

**నల్లగొండ,మే 28,మన సాక్షి:**



మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత నందమూరి తారక రామారావు నూట ఒకటవ జయంతి వేడుకలను మంగళవారం జిల్లా టిడిపి కార్యాలయంలో టిడిపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మల మధుసూదన్ రెడ్డి హాజరై కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ స్థాపించి 42 సంవత్సరాలు అయినప్పటికీ ఎన్టీఆర్ ఆశయాలను సిద్ధాంతాలను ఇప్పుడు ఉన్న ప్రభుత్వాలు కొన్ని పాటిస్తున్నాయన్నారు. ఆనాడు ఎన్టీఆర్ దేశంలో తెలుగువారి ఔన్నత్యాన్ని కాపాడటానికి దశదిశలా తెలుగు వారి ప్రతిష్టాలను చాటి చెప్పాడని అన్నారు. బడుగు బలహీన వర్గాల వారికి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని, ఆనాడు ఉన్నటువంటి పటేల్ పట్వారి వ్యవస్థను రద్దు చేసి మండల వ్యవస్థను తీసుకువచ్చిన గొప్ప మహానుభావుడు అన్నారు.ఈ కార్యక్రమంలో నల్గొండ పట్టణ అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు, అధికార ప్రతినిధి కూరల విజయకుమార్,పార్లమెంట్ కార్యదర్శులు కొండేటి దయాకర్ , నల్గొండ పట్టణ ప్రధాన కార్యదర్శి గోగులా నాగరాజు నాయకులు జంపాల చంద్రశేఖర్ ,రఫీ ,గంగాధర స్వరాజ్, తేలు రవి, బొంత రమేష్ ,భూతం వెంకటయ్య, కాంచనపల్లి క్రాంతి, మంగళపల్లి వెంకటేశం ,ఆరేళ్ల కొండలు, తిరుపతిరావు ,ఐత రాజు, పాల్గొన్నారు.

# ప్రారంభమైన హనుమాన్ జయంతి వేడుకలు



**సూర్యాపేట,మే 28,మన సాక్షి:**

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎమ్మార్వో ఆఫీసు రోడ్డులో గల శ్రీ భక్తాంజనేయ స్వామి దేవస్థానంలో ఐదు రోజులపాటు జరుగు హనుమాన్ జయంతి వేడుకల్లో భాగంగా మొదటి రోజు మంగళవారం కలశస్థాపనతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అఖండ దీపారాధన, విశ్వక్సేన పూజ, సుందరకాండ పారాయణం, విష్ణు సహస్రనామ పారాయణం, భగవద్గీత పారాయణం, హనుమాన్ చాలీసా పారాయణమును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుధాకర్ పి వి సి అధినేతలు మీలా మహదేవ్, మీలా వాసుదేవ్ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ కొత్త ఆంజనేయులు ఇన్చార్జి కార్యనిర్వాహణాధికారి వై.శ్రీనివాసరెడ్డి అర్చకులు దరూరి శ్రీ రామానుజాచార్యులు దరూరి శ్రీధరాచార్యులు, దరూరిశ్రీనాథ చార్యులు మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు వెంపటి సురేష్, భక్తులు పబ్బా రామమూర్తి, జయ ప్రద, కొత్తా రజనీ ,శ్రీరంగం రాము, మీలా రవి శంకర్ దేవాలయ క్లర్క్ దేవేంద్ర చారి, కిరణ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

**అష్టోత్తర శత ఘటాభిషేకం:**

హనుమాన్ జయంతి వేడుకల్లో భాగంగా బుధవారం ఉదయం ఎనిమిది గంటలకు ఆంజనేయ స్వామికి అష్టోత్తర శతఘటాభిషేకం, సుందరహో మం అభిషేకంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు దేవాలయ ఫౌండర్ ర్ ఫ్యామిలీ మెంబర్ కొత్త ఆంజనేయులు తెలిపారు.

# తొలి తెలంగాణ ఉద్యమ కారులకు పింఛన్లు ఇవ్వాలి



**సూర్యాపేట,మే 28,మన సాక్షి:**

1969 తొలి తెలంగాణ ఉద్యమ కారులకు పింఛన్లు ఇవ్వాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు బొమ్మిడి లక్ష్మినారాయణ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రం నుండి హైదరాబాద్ ఘన్ పార్క్ వద్ద జరిగే అమర వీరులకు నివాళులు అర్పించే కార్యక్రమనకు 50మంది నాలుగు వాహనాలలో బయలుదేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా ఉద్యమకారులను కాలయాపన చేయకుండా ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. రాష్ట్ర అధ్యక్షులు చక్రగిరి రామరాజుతో కలిసి మంత్రులను కూడా కలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు కిషన్ నాయక్, కొత్తూరు వెంకటేశ్వర్లు, బందు రుద్రమ్మ, చిత్రం భద్రమ్మ, హేమ్లా నాయక్, నర్సింహా రెడ్డి, మందడి మోహన్ రెడ్డి, పెద్దయ్య, దయానందం, నరేంద్రుని విద్యా సాగర్, కక్కిరేణి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీ రామారావు జయంతి వేడుకలు



**చింతపల్లి,మే 28,మన సాక్షి:**

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 101వ జయంతి వేడుకలను పురస్కరించుకొని చింతపల్లి మండల పరిధిలోని ( మాల్) వెంకటేశ్వర నగర్ గొడకొండ్ల గ్రామంలోని బస్టాండ్ సమీపంలో గల యాపిల్ ఆసుపత్రి ఆవరణలో మంగళవారం టిడిపి మండల శాఖ ఆధ్వర్యంలో స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి ఘనంగా నివాళులర్పించి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని రోగులకు అరటి పండ్లు బ్రెడ్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ స్వర్గీయ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు 1923, మే 28వ తేదీన ఆంధ్రప్రదేశ్ లో ని కృష్ణాజిల్లా నిమ్మకూరు గ్రామంలో జన్మించారని సినిమా నటుడుగా, సినిమా దర్శకుడుగా, నిర్మాతగా, రంగస్థల నటుడుగా, రాజకీయ వేత్తగా ఎదిగి 1982 మార్చి 29న "తెలుగుదేశం "పార్టీని స్థాపించడాని ఆనాటినుండి ప్రజలను చైతన్య పరుస్తూ ఆంధ్రప్రదేశ్ నలుమూలప్రచారాన్ని కొనసాగించాడని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు ఉప్పల రమేష్, గ్రామ శాఖ అధ్యక్షులు రెడ్డగోని పెద్దయ్య, సూరు ముత్యాలు, ఎదుల సాలయ్య, పత్తి గళ్ళ వెంకటేష్, ఆడెపు జంగయ్య, దోటి మహేష్, దోటి యాదయ్య, ఎదుల బాలయ్య, తోకల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ డెలివరీ జూన్ 15 కల్లా పూర్తి చేయాలి

## సిఎంఆర్ పెట్టిని వారిపై చర్యలు

## జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు



**సూర్యాపేట,మే 28,మన సాక్షి:**

ఖరీఫ్ సీజన్ 23- 24 గాను సీఎంఆర్ రైస్ డెలివరీని జూన్ 15లోగా తప్పనిసరిగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు మిల్లర్ల ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ సమావేశ మందిరం నందు జిల్లా ఆదనపు కలెక్టర్ రెవెన్యూ బివిస్ లత, అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావుతో కలిసి జిల్లాలోని రైస్ మిల్లర్లు సంబంధిత అధికారులతో సీఎంఆర్ రైతు డెలివరీ పై సమీక్షించారు. సీఎంఆర్ రైస్ డెలివరీ జూన్ 15 కల్లా పూర్తి చేయాలని నిర్దేశత సమయంలోగా మిల్లుల వారిగా తమ కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు. సీఎంఆర్ బకాయి ఉన్న రైస్ మిల్లర్లు సకాలంలో మిల్లింగ్ చేసి సీఎంఆర్ అప్పగించకపోతే అట్టి మిల్లులపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈరోజు సమావేశానికి రాని రైస్ మిల్లుల యజమానులకు రెవెన్యూ సమన్స్ ఇవ్వాలని జాయింట్ కలెక్టర్ కు కలెక్టర్ ఆదేశించారు. మిల్లుల వారిగా వారి లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ జనార్దన్ రెడ్డి, డిఎస్ఓ మోహన్ బాబు, సివిల్ సప్లై డిఎం రాములు డిఎం మార్కెటింగ్ సోమశేఖర్ శర్మ ఏఎస్ఓ పుల్లయ్య కోదాడ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు, సెక్రెటరీ, మధు, జయప్రకాష్, సూర్యాపేట సెక్రెటరీ చంద్రశేఖర్, డిటిసిఎస్ లు రామ్రెడ్డి, రాజశేఖర్, నాగలక్ష్మి, విజయ శేఖర్, 50 మిల్లులకు చెందిన యజమానులు పాల్గొన్నారు.

# డిటిసి ఆఫీసులో ఏసీబీ ఆకస్మిక తనిఖీలు





## ఏజెంట్ల ద్వారా పనులు చేయిస్తున్న అధికారులు

## పట్టుబడిన ఏజెంట్లు నగదు రికార్డులు స్వాధీనం

**నల్లగొండ, మే 28,మన సాక్షి:**

జిల్లా కేంద్రంలోని డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కార్యాలయంలో అనేక అవకతవకలు అక్రమాలు జరుగుతున్నాయి అనే ఫిర్యాదులపై రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు మంగళవారం నల్లగొండ ఏసీబీ డిఎస్పి జగదీష్ చందర్ డిటిసి కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.తనిఖీ సమయంలో లైసెన్సులు ఆర్సిలు తదితర పనుల కోసం వచ్చిన వారిని వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఇదే సందర్భంలో అనుమతులు లేకుండా డిటిసి కార్యాలయంలో కార్యాలయం అధికారుల అనుమతితో వివిధ సర్టిఫికెట్ల కోసం వచ్చిన ఆరుగురు ఏజెంట్లను పట్టుకొని విచారించగా వారు ప్రజల నుండి డబ్బులు వసూలు చేస్తూ అక్రమాలకు పాల్పడుతూ ప్రజలను మోసం చేస్తున్నారని తెలుసుకున్నారు.వారి వద్ద నుండి రికార్డులను, కొంత నగదును స్వాధీనం చేసుకొని మరింత లోతుగా విచారిస్తున్నారు. కార్యాలయంలోని వివిధ విభాగాలలో తనిఖీలు జరుగుతున్నాయని ఎసిబి డిఎస్పి జగదీష్ చందర్ తెలిపారు .ప్రభుత్వ అధికారులు లంచం అడిగితే ఇవ్వకుండా 10 64 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయాలని వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. విచారణ అనంతరం డిటిసి కార్యాలయంలో దోషులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు .ఈ ఆకస్మికతనిఖీలో డిఎస్పిఎస్పిబి జగదీష్ చందర్ ఆధ్వర్యంలో సిఐలు రామారావు వెంకటేశ్వరరావు 12 మంది ఏసీబీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఓట్ల లెక్కింపునకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

## రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్




**నల్లగొండ ,మే 28, మన సాక్షి:**

జూన్ 4వ తేదీ నిర్వహించనున్న పార్లమెంటు ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా అన్ని జిల్లాలలో ఏర్పాట్లను జూన్ 1 లోపే పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు.పార్లమెంటు ఎన్నికల ఓట్ల లెక్కింపు పై మంగళవారం ఆయన హైదరాబాద్ నుండి అదనపు సీఈవోలు సర్ఫ రాజ్ అహ్మద్ ,లోకేష్ కుమార్, డిప్యూటీ సి ఈ ఓ,పోలీస్ అధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు ,ఎస్పీలు, జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఓట్ల లెక్కింపు కేంద్రాలలో జిల్లా ఎన్నికల అధికారి తో పాటు, ఒక ఇన్చార్జి అధికారిని నియమించాలని, గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని, గుర్తించిన వారిని మాత్రమే కౌంటింగ్ కేంద్రంలోకి అనుమతించాలని, ఇందుకు సరైన విధంగా తనికి చేయాలని, కౌంటింగ్ కేంద్రంలోకి ఎలాంటి రికార్డెడ్ డివైస్ లను అనుమతించవద్దని, మీడియాకు మీడియా కేంద్రంలో ఎప్పటికప్పుడు రౌండ్ల వారిగా ఫలితాలు వెల్లడి చేసేలా అదనపు ఏఆర్వోలను నియమించాలని, మీడియాతో పాటు ప్రజలకు తెలిసే విధంగా ఎల్ఈడి స్క్రీన్లు ఏర్పాటు చేయాలని, వివిధ రకాల ఫారాలను సమర్పించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. అంతకుముందు అదనపు సీఈ ఓలు ఎన్నికల ఓట్ల లెక్కింపుకు సంబంధించి ఏర్పాటు చేయనున్న టేబుల్లు ,రౌండ్లు, పోస్టల్ బ్యాలెట్, లెక్కింపు కేంద్రంలోకి అనుమతించేవారు, సీసీటీవీలు, రిపోర్టు లు, డిస్ప్లే, తదిత అంశాలపై సూచనలు చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా నుండి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన, జిల్లా ఎస్పీ చందనా దీప్తి, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, డిఆర్ఓ డి. రాజ్యలక్ష్మి, ఆర్డిఓ రవి, డిఎస్పి శివరాం రెడ్డి ఇతర అధికారులు, తదితరులు హాజరయ్యారు.

# ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

- సీఐ సద్గురుడు




**రామసముద్రం,మే 28,మన సాక్షి:**

శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా గొడవలు అల్లర్ల లో పాల్గొన్నట్లయితే వారి పై కఠిన చర్యలు తీసుకొంటామని మదనపల్లి సీఐ సద్గురుడు ఎస్సై చంద్రశేఖర్ హెచ్చరించారు.సీఐ సద్గురుడు మంగళవారం పోలీస్ స్టేషన్ లో మాట్లాడుతూ ఎన్నికల లెక్కింపు పూర్తియ్యే వరకు మరింత జాగ్రత్తగా ఉండాలన్నారు.చట్టాన్ని వ్యతిరేకించే విధంగా వ్యవహరించవద్దని స్పష్టం చేశారు. శాంతి భద్రతలకు భంగంకలిగించే వారిపై కఠిన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు.ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులు వారికి సంబందించిన వ్యక్తులు ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు, సభలు సమావేశాలు చేయరాదని హెచ్చరించారు.అలాగే క్రాకర్స్ కాల్చుటకు ఎలాంటి అనుమతులు లేవన్నారు ఎస్సై చంద్రశేఖర్ మాట్లాడుతూ రౌడీ షీటర్లు,నేరచరిత్ర కలిగిన వ్యక్తులపై నిఘా ఉంచడం జరిగిందని. ప్రతి రోజు మాసిబ్బందితో కలిసి గ్రామాల్లో పల్లెనిద్ర నిర్వహిస్తున్నామని అన్నారు. శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్సించేది లేదన్నారు. ఎక్కడైనా గ్రూపు గ్రూపులుగా మద్యం తాగి గొడవలు సృష్టిస్తే వారిపై క్రిమినల్ కేసులు పెట్టి జైలుకు పంపడం జరుగుతుందన్నారు. మండలంలో ప్రజలందరూ వివాధాలకు దూరంగా ఉండాలని. శాంతియుతం గా మెలగాలని కోరారు. ఈకార్యక్రమంలో సీఐ సద్గురుడు, ఎస్సై చంద్రశేఖర్, గంగిరెడ్డి, శాంతకుమారి, లోకేష్,మోహన్ కుమార్ కిరణ్ యాదవ్,శ్రీనివాస్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# వైసిపి నాయకునిపై పోలీసులకు ఫిర్యాదు

**రామసముద్రం,మే 28,మన సాక్షి:**

రామసముద్రం మండలం చెంబకూరుకు చెందిన జి.చంద్రశేఖర్ టిడిపి అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను అసభ్య పదజాలం తో దూషించారని మండలపార్టీ అధ్యక్షుడు విజయ్ కుమార్ గౌడు స్థానిక పోలీసులకు మంగళవారం పిర్యాదు చేసారు.చెంబకూరు పంచాయతీ సర్పంచి కుమారుడైన చంద్రశేఖర్ సోమవారం ఓ బార్ లో మద్యం సేవించి నారా చంద్రబాబు నాయుడు ను నిస్కారణంగా అసభ్య పదజాలంతో దూషించిన వీడియో సామాజిక మాధ్యమం లో వైరల్ అయింది.దీనిని తీవ్రంగా ఖండించిన టిడిపి శ్రేణులు వైసిపి నాయకులు కొంతమంది ఉదేశ్య పూర్వకంగా టిడిపి నాయకులను రెచ్చగొట్టే విధంగా అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని,న్యాయ వ్యవస్థపై నమ్మకంతో ఓపికగా ఉన్నామని,ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా బాధితునిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని విజయ్ కుమార్ గౌడు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు లో పేర్కొన్నారు.

# రంగనాథస్వామి కళ్యాణ వైభోగమే...

## కళ్యాణ వేడకకు హాజరైన మంత్రి దామోదర రాజనర్సింహా...

## వేలాదిగా తరలివచ్చిన భక్తులు..



**అందోలు, మే 28,మనసాక్షి :**

అందోలు గ్రామంలోని చారిత్రతాత్మకమైన శ్రీభూనీలా సమేత రంగనాథ ఆలయ వర్షికోత్సవాలలో భాగంగా మంగళవారం రంగనాథస్వామి,రుక్మిణీ, సత్యభామ సమేత మురళి కృష్ణ స్వామివార్ల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా సాగింది. కళ్యాణ మహోత్సవం రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సీ.దామోదర రాజనర్సింహా కూతురు త్రిష మణికంఠ దంపతులు, మున్సిపల్ కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు, రాధిక దంపతులు, మాజీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పోల రఘునాథ్ దంపతుల చేతుల మీదుగా వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య ఘనంగా కళ్యాణమహోత్సవం జరిగింది. మంగళ వాయిద్యాలు. వేదపండితుల మంత్రోచ్ఛరణలతో ఆ ప్రాంతమంతా మారు మ్రోగిపోయింది. మండపాన్ని రకరకాల పూష్పాలు, పండ్లతో నయన మనోహరంగా ప్రత్యేకంగా అలంకరించారు. భక్తుల గోవింద నామస్మరణలతో అర్చక స్వాములు కళ్యాణ మహోత్సవ తంతును నిర్వహించారు. ఉత్సవ మూర్తులకు పట్టు వస్త్రాలు ఆభరణాలతో , దివ్య మనోహరంగా అలంకరించిన ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపంలోని కళ్యాణ వేదికపై ఆశీనులను చేశారు. అర్చకులు కళ్యాణ తంతులో భాగంగా రంగనాథ స్వామి అమ్మవార్లకు జిలకర బెల్లం, మాంగళ్య ధారణ,తలంబ్రాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ అర్చకులు శ్యాంనాథశర్మ ఆద్వర్యంలో అర్చకుల బృందం కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు.

**2 గంటల పాటు కళ్యాణాన్ని తిలకించిన మంత్రి..**

రంగనాథస్వామి,రుక్మిణీ, సత్యభామ సమేత మురళి కృష్ణ స్వామివార్ల కళ్యాణ మహోత్సవానికి హజరైన మంత్రి కళ్యాణ మహోత్సవం ప్రారంభం నుండి కళ్యాణతంతు ముగిసే వరకు సుమారుగా రెండు గంటలకు పైగా వేదిక వద్దే కూర్చొని మంత్రి కళ్యాణాన్ని తిలకించడం విశేషం. కళ్యాణం ముగిసిన తర్వాత రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహాను వేద పండితులు ప్రత్యేకంగా ఆశీర్వచనాలు అందజేశారు.

**కొబ్బరికాయలకు వేలంపాట..**

కళ్యాణోత్సవాల సందర్భంగా పూజా కార్యక్రమంలో వినియోగించుకున్న కొబ్బరి కాయలను అర్చకులు వేలం పాట వేశారు. ఈ వేలం పాటలో మంత్రి కూతురు త్రిష, మణికంఠ దంపతులు రూ.27,777కు, అందోలు%-%జోగిపేట మున్సిపల్ 17వ వార్డు కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు,రాధిక దంపతులు రూ.24 వేలకు దక్కించుకున్నారు. మిగతా కొబ్బరి కాయలను స్థానిక భక్తులు తక్కువ ధరకే దక్కించుకున్నారు. ఈ దంపతులకు ఆశీర్వాదాలు అందజేసి కొబ్బరి కాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జి.మల్లయ్య, మార్క్‌ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్ ఎస్.జగన్మోహన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ఎస్.కృష్ణారెడ్డి, ప్రదీప్‌గౌడ్, కౌన్సిలర్లు హరికృష్ణాగౌడ్, సురేందర్‌గౌడ్, కే.నాగరాజు, ప్రవీణ్‌కుమార్, మాజీ వైస్ చైర్మన్ రాములు, ఆలయ కమిటీ సభ్యులు రామకృష్ణ, మల్లేశం, సత్యనారాయణ, రొయ్యల శ్రీనివాస్, సందీప్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.



# మైనర్ డ్రైవింగ్,త్రిబుల్ రైడింగ్,గురించి అవగాహన

## గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి




**గజ్వేల్,28,మనసాక్షి**

మైనర్ డ్రైవింగ్ చేస్తున్న పిల్లలను పట్టుకొని వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ చేయడం జరిగింది.పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ఈరోజు గజ్వేల్ ఇంద్రపార్క్ చౌరస్తా వద్ద మైనర్ డ్రైవింగ్,నెంబర్ ప్లేటు లేని వాహనాలపై మరియు నెంబర్ ప్లేట్ సరిగా లేని వాహనాలపై త్రిబుల్ రైడింగ్,పై వాహనదారులకు ప్రజలకు అవకాహన కల్పించడం జరిగింది.ఈ సందర్భంగా గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి మాట్లాడుతూ మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని సూచించారు.నడపడం చట్టప్రకారం నేరమని తెలిపారు.ప్రతి వాహనదారుడు రవాణా శాఖ ఉత్తర్వుల మేరకు నెంబర్ ప్లేట్ వాహనాలకు బిగించుకోవాలి,తరచుగా నెంబరు ప్లేట్ లేని వాహనాల చోదకులు వేగంగా నడుపుతూ తోటి వాహదారులను, పాదాచారులను, భయభ్రాంతులకు గురిచేస్తున్నందున నంబరు ప్లేట్లులేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించామని తెలిపారు.మరియు మోటార్ సైకిల్ వాహనదారుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని,నెంబర్ ప్లేట్ లేని వాహనదారులు అజాగ్రత్తగా,అతివేగంగా వాహనాలు నడుపుతునందున్న ప్రమాదం జరిగే అవకాశం ఉందని, నెంబర్ ప్లేట్ నెంబర్ ప్లేట్ లేని వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు.మోటార్ సైకిల్ పై ముగ్గరు ప్రయాణించ వద్దని,వాహనం నడిపే ప్రతి వ్యక్తి డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని,ప్రతి ఒక్కరూ వాహనానికి సంబంధించిన డాక్యుమెంట్స్ వెంబడి ఉంచుకోవాలని త్రిబుల్ రైడింగ్,రాష్ డ్రైవింగ్ చేయవద్దని సూచించారు.మరియు మోటార్ సైకిల్ వాహన చోదకులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని హెల్మెట్ బరువుగా కాకుండా బాధ్యతగా భావించాలని,హెల్మెట్ మా శాసనం కాదు మీ సంక్షేమం,హెల్మెట్ ఒక వస్తువు కాదు ప్రాణాన్ని కాపాడే ఆయుధం,రోడ్ చిన్నదైనా పెద్దదైన,పడితే ప్రమాదమే ఆదమరిస్తే విషాదమైన ఎక్కడైనా ఎప్పుడైనా చిన్నవారైన పెద్దవారైనా ప్రమాదం పొంచి ఉన్నదని ఎవరికెరుక అందుకే ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు ప్రజలందరూ తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు.రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడపాలని సూచించారు.నెంబర్ సరిగ్గా లేని వాహనాల పై కొంతమంది నేరస్తులు బండ్లపైన వచ్చి దొంగతనాలు చేయడం, మరియు చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతు ఒదని తెలిపారు. తరచుగా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## పత్తి విత్తనాల కొనుగోలుపై రైతులకు అవగాహన

**చింతపల్లి,మే 28,మన సాక్షి:**



రైతులు పంటల సాగు కోసం ప్రభుత్వ గుర్తింపు పొందిన పత్తి విత్తనాల కొనుగోలు విషయంలో తగిన జాగ్రత్తలు వహించాలని మండల వ్యవసాయ విస్తరణ అధికారి ఎం.మౌనిక అన్నారు మంగళవారం చింతపల్లి మండల పరిధిలోని తేదేడు క్లస్టర్ పరిధిలోగల తిరుమలాపురం గ్రామంలో రైతులతో సమావేశమై పత్తి విత్తనాల కొనుగోలు విషయాలపై అవగాహన కల్పించారు. మార్కెట్లోని ప్రభుత్వ గుర్తింపు పొందిన డీలర్ల వద్దనే పత్తి విత్తనాలు కొనుగోలు చేయాలని, విత్తనాలు కొనుగోలు చేసిన వెంటనే డీలర్ వద్ద నుండి కొనుగోలు రసీదును రైతులు వెంటనే పొంది భద్రపరచుకోవాలన్నారు. ప్యాకింగ్ లేకుండా విడిగా ఉంటే ఆ విత్తనాలను కొనుగోలు చేయకూడదన్నారు. రైతులకు తెలియకుండా లేబుల్ లేని విత్తనాలు ఎవరైనా డీలర్లు విక్రయించినట్లయితే వారి డీలర్ షిప్ ను రద్దు చేయడంతో పాటు షాప్ లైసెన్స్ కూడా రద్దు చేయడం జరుగుతుందన్నారు.రైతులు డీలర్ వద్ద నుండి తీసుకున్న రసీదు పంట ముగిసే వరకు తమ వద్ద భద్రపరచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## రావిఆకుపై ఎన్టీఆర్ చిత్రం

**కంగ్టి మే,28, మన సాక్షి :-**

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణానికి చెందిన ప్రముఖ పత్ర చిత్రకారుడు గుండు శివకుమార్ రావి ఆకుపై స్వర్గీయ మాజీ సీఎం నందమూరి తారక రామారావు చిత్రాన్ని రూపొందించి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్టిస్ట్ నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ 300 పైగా చిత్రాల్లో నటించి పలు చిత్రాలను నిర్మించి దర్శకత్వం వహించారన్నారు. ఎన్టీఆర్ అంటే తెలియని తెలుగు వారెవరు ఉండరని పేర్కొన్నారు.



## ఎమ్మెల్సీగా తీన్మార్ మల్లన్న విజయం ఖాయం



**అర్వపల్లి,మే 28,మన సాక్షి:**

నల్లగొండ,ఖమ్మం,వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో పాల్గొన్న అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జ్ సామ అభిషేక్ రెడ్డి తెలిపారు.మంగళవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటుకు బలమైన స్థానం ఉందని, ఓటు హక్కును వినియోగించుకున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.భువనగిరి పార్లమెంటు నుండి ఎంపీ అభ్యర్థిగా కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీగా తీన్మార్ మల్లన్న విజయం సాధిస్తారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ చెప్పిన, ఇచ్చిన వాగ్దానాలను నెరవేస్తుందని అన్నారు.రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నట్లు, తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు , గుడిపల్లి మధుకర్ రెడ్డి,అల్వాల వెంకటస్వామి ముదిరాజ్, నిద్ర సంపత్ నాయుడు ,భైర బోయిన మహారాజ్, దేవస్థానం మజి చైర్మన్ సైదులు ముదిరాజ్,

కోమటి సోమయ్య, మరిపెల్లి సురేష్, పాల్గొన్నారు, ఎమ్మెల్సీ ఎన్నికలలో వివిధ స్థాయిలో ఎన్నికల ఏర్పాట్లు సమర్థవంతంగా నిర్వహించిన అధికారులకు అనధికారులకు సిబ్బందికి అభినందనలు తెలిపారు.

## ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే

**మిర్యాలగూడ టౌన్, మే 28, మన సాక్షి:**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 101వ జయంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎన్టీఆర్ తన నటనతో తెలుగు ప్రజల హృదయాలను గెలుచుకోవడమే కాకుండా తన పరిపాలనలో తెలుగువాడి ఆత్మగౌరవాన్ని పెంచిన గొప్ప మహోన్నతమైన నాయకుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. ఎన్టీఆర్ ని ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

## సబ్బుబిళ్ల ఏన్టీఆర్ చిత్రం

**గజ్వేల్,28,మనసాక్షి**



సిద్దిపేట జిల్లా గద్వాల్ పట్టణంలో మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 101వ జయంతిని పురస్కరించుకుని సబ్బుబిళ్ల మీద ఎన్టీఆర్ చిత్రాన్ని అద్భుతంగా చిత్రించి ఘన నివాళులు అర్పించారు.సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక,అధ్యక్షులు, రాష్ట్రస్థాయి కలారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ మనదేశ నిజమైన హిందూధర్మ కర్త మూలవిరాట్ విశ్వవిఖ్యాత,నటసార్వభౌమ నందమూరి తారక రామారావు అన్నారు.తెలుగు ప్రజల హృదయాలలో ఆరాధ్య దైవంగా నిలిచి, "అన్న గారు"అనే పదానికి శాశ్వత చిరునామాగా మారిన విశ్వ విఖ్యాత నటసార్వభౌమ పద్మశ్రీ డా॥ నందమూరి తారక రామ రావు జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పించారు.

## మాజీ సర్పంచ్ సుధాకర్ దంపతులకు తీవ్ర గాయాలు.

**నేలకొండపల్లి, మే 28 మన సాక్షి:**



మాజీ సర్పంచ్ సుధాకర్, బైక్ పై వస్తున్న దంపతులకు బర్రెలు తగిలి రోడ్డుపై పడ్డారు. దీంతో తీవ్ర గాయాలయ్యాయి. బాధితుల కథనం ప్రకారం వీరాలిలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని మంగాపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సుధాకర్ దంపతులు. ఓ శుభకార్యానికి వెళ్లి వస్తుండగా కూసుమంచి దగ్గర ఒకసారిగా బర్రెలు రోడ్డు మీదకు రావడంతో దంపతులకు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో ఇరువురినిఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిని తరలించారు.

## సిపిఎం సీనియర్ నాయకుడు మంగయ్య మృతి

### - జోహార్లు అర్పించిన సీపీఎం నాయకులు

**వేములపల్లి, మే 28, మన సాక్షి:**



మండలంలోని రావులపెంట గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడు పిల్లి మంగయ్య గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందాడు.వారి మృతి పట్ల సిపిఎం పార్టీ నాయకులు సంతాపం తెలిపారు.మంగయ్య పార్టీవదేహం పై ఎర్రజెండా కప్పి జోహార్లు అర్పించారు.మంగయ్య మృతి సిపిఎం పార్టీకి తీరని లోటు అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు కందుల నాగిరెడ్డి,శీలం చిన్న సైదులు,మాజీ ఎంపిటిసి శీలం కళమ్మ,పోలబోయిన వరలక్ష్మి, శీలం పద్మ, సైదులు,తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీలలో పడకేసిన అభివృద్ధి

**మందమర్రి రూరల్ 28 మే మనస్సాక్షి న్యూస్.**



మందమర్రి మండలంలోని వివిధ గ్రామపంచాయతీలలో అభివృద్ధి కుంటుపడింది. ఫిబ్రవరి 2024తో సర్ప0చులపదవీకాలం ముగియడంతో ప్రత్యేక అధికారుల పాలన జరుగుతుంది. అధికారుల పాలన నుండి కనీస అవసరాలు అయినా త్రాగునీరు వీధి దీపాలు క్లోరినేషన్ అస్తావ్యస్తంగా మారిపోయింది .ప్రత్యేక అధికారులకు ఈ విషయాలపై ఎన్నిసార్లు చెప్పినప్పటికీ ఏమాత్రం పట్టించుకోవడం లేదని గ్రామస్తులు తెలిపారు. సారంగపల్లి గ్రామంలోని మద్యవాడలో వీధి దీపాలకు బిగించిన స్విచ్ బోర్డు కాలిపోయి వీధి దీపాలు వెలగడం లేదని ఆ కాలనీవాసులు తెలియజేశారు. కనీసం చిన్న చిన్న పనులు కూడా ప్రత్యేక అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు .ఇప్పటికైనా గ్రామపంచాయతీ అధికారులు స్పందించి కనీస అవసరాలు తీర్చాలని గ్రామస్తులు తెలిపారు.

## కామ్రేడ్ యాగన్న ఆశయాలను సాధిద్దాం

**అర్వపల్లి,మే 28,మన సాక్షి:**



పీడిత ప్రజల అభివృద్ధికి నిరంతరం పనిచేస్తూ భూస్వాముల పెత్తం దారులను ఎదిరిస్తూ విప్లవ ఉద్యమంలో మరణించిన కామ్రేడ్ పోలబోయిన యాగన్న ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు పని చేయాలని న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి డేవిడ్ కుమార్ అన్నారు.సూర్యాపేట జిల్లా అర్వపల్లి మండలం జాజిరెడ్డిగూడెం లో జరిగిన పోలబోయిన యాగాన్న మూడవ వర్ధంతి స భలో పాల్గొని మాట్లాడారు. న్యూ డెమోక్రసీ డివిజన్ నాయకులు పోలబోయిన లింగయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా స్తూపం ఆవిష్కరించిన తర్వాత యాగన్న పై పాడిన పాటలు సి డిని ఆవిష్కరించారు.జిల్లా కార్యదర్శి గంట నాగయ్య, బొడ్డు శంకర్, పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలబోయిన కిరణ్, స %శీ%పట కాశయ్య తడకమళ్ళ సంజీవ, గ్రామ కార్యదర్శి వాడకాల బయన్న చామకూరి నరసయ్య, మధుకర్, సింహాద్రి, పిడమర్తి భరత్, ప్రవీణ్ శ్రీధర్, పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.